# సీట్ నోటీస్ కు కాంగ్రెస్ పార్టీకి ఏం సంబంధం



వివరాలు 2లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం 4, ఫిబ్రవరి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10



## అక్రమ నిర్మాణాలకు అడ్డాగా..
# తుక్కుగూడ జిహెచ్ఎంసి

- ఎలాంటి అనుమాతులు లేకుండానే అక్రమ షెడ్ల నిర్మాణాలు
- మున్సిపల్ నుండి జిహెచ్ఎంసి కావడంతో పట్టించుకోని అధికారులు
- టిపిఓ ను సంప్రదించగా నాకు తెలియదు అంటూ సమాధానం
- జిహెచ్ఎంసి కమిషనర్ సుమన్ రావుకు ఎన్నిసార్లు సంప్రదించిన సమాధానం లేదు
- అక్రమ నిర్మాణాలపై వెంటనే శంషాబాద్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలి



మహేశ్వరం ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి) అక్రమ నిర్మాణాలకు అడ్డాగా తుక్కుగూడ జిహెచ్ఎంసి మారిందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. తుక్కుగూడ జిహెచ్ఎంసి పరిధిలో శ్రీశైలం జాతీయ రహదారి ఇమామ్ కూడా లో అక్రమంగా పెద్ద ఎత్తున షెడ్ల నిర్మాణం జరుగుతున్నాయి వాటికి ఎలాంటి అనుమాతులు లేకున్నా ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణం జరుగుతున్నాయి ఇదంతా జరుగుతున్న జిహెచ్ఎంసి అధికారులు పట్టించుకోకపోవడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. తుక్కుగూడ మున్సిపల్ నుండి జిహెచ్ఎంసి కావడంతో తుక్కుగూడ మున్సిపల్ కార్యాలయంలో అధికారులు ఎవరూ లేకపోవడం

వివరాలు 11లో..

## ఎల్లంపేట్ చైర్పర్సన్ అభ్యర్థి..
# నా కళాశాల విద్యార్థి!

- -కాంగ్రెస్ ప్రభుత్వంపై మల్లారెడ్డి ఘాటు విమర్శలు
- -ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ జోరు
- -అభ్యర్థుల తరపున ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రచారం



## డబిల్ పూర్ లో
# బిఆర్ఎస్ జోరు

- అమలు కానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్
- మూడు మున్సిపాలిటీలను బిఆర్ఎస్ కైవసం చేసుకుంటుంది
- డబిల్ పూర్ లో కర్మాన్ మీటింగ్లో ఎమ్మెల్యే మల్లారెడ్డి



## అభివృద్ధి పనులే కాంగ్రెస్ కు
# పట్టం కడతాయి

-మేడ్చల్ మల్కాజిగిరి డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



# అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా!

## -ఓటర్లకు చిన్నోళ్ల ప్రేమ్ కుమార్ విజ్ఞప్తి

**మేడ్చల్ పిబ్రవరి 3 (ప్రజాజ్యోతి):** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని నూతనకల్ 21వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో దిగిన తనను వార్డు ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చిన్నోళ్ల ప్రేమ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చిన్నోళ్ల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ.. 21వ వార్డు అభివృద్ధికి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. తాను డబ్బులు సంపాదించుకోవడానికి రాజకీయంల్లోకి రాలేదని, ప్రజలకు సేవ చేయడానికి మాత్రమే వచ్చానని పేర్కొన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓట్లేసి గెలిపిస్తే వార్డు అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు వార్డు ప్రజలకు ఎల్లవేళలా అందజేయడానికి ముందుంటానని తెలిపారు. దీంతోపాటుగా ఎల్లవేళలా వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తానని హామీ ఇచ్చారు. వార్డు అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడుతూ సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తానని తెలియజేశారు. అధికారంలో ఉన్న పార్టీకి అండగా ఉంటే వార్డు పరిధిలోని సమస్యల పరిష్కారం సులువుగా జరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. వార్డు అభివృద్ధికి ఒక ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేసుకొని ముందుకు సాగుతానని హామీ ఇచ్చారు. వార్డు పరిధిలోని యువకులకు స్థానికంగా ఉన్న పరిశ్రమలలో ఉద్యోగాలు వచ్చే విధంగా తనవంతు సహకారం ఉంటుందని అన్నారు. వార్డు పరిధిలోని ఓటర్లందరూ


హస్తం గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చిన్నోళ్ల ప్రేమ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# కేంద్రప్రభుత్వబడ్జెట్ కార్మిక వ్యతిరేక బడ్జెట్ ఇది పేదల బడ్జెట్ కాదు కార్పొరేట్ సంస్థల బడ్జెట్ ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్రప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 3(ప్రజా జ్యోతి)** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు వ్యతిరేకంగా వ్యతిరేకంగా జగద్గిరిగుట్టలో ఐఎన్టీయూసీ కార్మికులు నిరసన తెలియజేశారు గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి బడుగు బలహీన వర్గాల్లో నోట్ల మన్ను పోశాడని లేబర్ చట్టాలను రద్దుచేసి నాలుగు భాగాలుగా విభజించి కార్మికుల హక్కులను కాలరాసారని ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజనం గ్రామీణ వైద్య కార్మికులకు రిటర్మెంట్ అయినా కోట్లాదిమంది కార్మికుల 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఈపీఎఫ్ పింఛన్ 7500 పెంచాలని సుదీర్ఘంగా పోరాటం చేస్తున్న కార్మికులను పట్టించుకోలేదని కార్పొరేటర్ కొమ్ముకాస్తున్న మోడీ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ను కార్మికులందరూ వ్యతిరేకించాలని ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఓబిసి జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ ఐ ఎన్ టి యు సి జాతీయ కార్యదర్శి డాక్టర్ బుదల అమర్ బాబు అన్నారు కనీస వేతన చట్టాన్ని ప్రస్తావించకుండా ఆమోదింప చేయడం దారుణమని అన్నారు ఫిబ్రవరి 12న జరుగు జాతీయ కార్మిక సంఘాల సమ్మెను సార్వత్క సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ కార్మిక నాయకులు యాదగిరి శేఖర్ మంగ తదితరులు పాల్గొన్నారు

# డబిల్ పూర్ లో బిఆర్ఎస్ జోరు

### అమలు కానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్
### మూడు మున్సిపాలిటీలను బిఆర్ఎస్ కైవసం చేసుకుంటుంది
### డబిల్ పూర్ లో కర్నాన్ మీటింగ్లో ఎమ్మెల్యే మల్లారెడ్డి



**మేడ్చల్, ఫిబ్రవరి 3(ప్రజాజ్యోతి):** మేడ్చల్ జిల్లాలోని మూడు మున్సిపాలిటీలను బిఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేస్తుందని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి జోష్యం చెప్పారు. ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని డబిల్పూర్ లో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులైన 11వ వార్డు గోశిక అఖిల సాయికుమార్, 12వ వార్డు దుడ్డు కల్పన మాణిక్యరావు, 13వ వార్డు వీర్లపల్లి రాజ మల్లారెడ్డి, 14వ వార్డు మొహమ్మద్ గౌస్, 23వ వార్డు జింకల నరేష్ ల తరపున మున్సిపల్ ఎన్నిక ప్రచార ర్యాలీలో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి విస్తృత పాల్గొని ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా డబిల్పూర్ గ్రామంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్లో ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక రాష్ట్రం దివాలా తీసిందని అన్నారు. అమలు కాని హామీలిచ్చి కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలోని చెరువులన్నీ నీటితో కళకళలాడేవని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నీళ్లన్నీ మాయమయ్యాయని అన్నారు. ప్రతి త్రాగునీరు దినం తప్పించి దినం అందేమని, ప్రస్తుతం రాష్ట్రమంతటా నీటి ఇబ్బందులతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. మేడ్చల్ జిల్లాలోని ఎల్లంపేట్, అలియాబాద్, మూడుచింతలపల్లి మున్సిపాలిటీలను బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు క్లీన్ స్వీప్ చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజలు మరల బిఆర్ఎస్ పార్టీని కోరుకుంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలంతా వ్యతిరేకంగా ఉన్నారని తెలిపారు. డబుల్ పూర్ లో నాలుగు జనరల్ స్థానాలు రాగా జనరల్ సీట్లో కూడా బీసీ, ఎస్సీలను పోటీలో తమ పార్టీ ఉంచిందని అన్నారు. ఎల్లంపేట మున్సిపాలిటీలో బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు.

**డబిల్ పూర్ లో బిఆర్ఎస్ జోరు**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ ఎల్లంపేట మున్సిపాలిటీలో జోరు పెంచింది. ప్రజల వద్దకు వెళుతూ కాంగ్రెస్ ప్రభుత్వవైఫల్యాలను ఎన్నికల ప్రచారం ద్వారా విస్తృతంగా వివరిస్తోంది. సమయం దొరికినప్పుడల్లా ఎమ్మెల్యే మల్లారెడ్డి రాష్ట్రప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేస్తూ, కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చాక నెరవేర్చలేదని ప్రజలకు వివరించే ప్రయత్నం చేస్తున్నారు. సోమవారం డబిల్ పూర్ లో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచార రోడ్ షో బిఆర్ఎస్ కార్యకర్తలతో కిక్కిరిసిపోయింది. డబుల్ పూర్ గ్రామంలో నిర్వహించిన బిఆర్ఎస్ ప్రచార వ్యాలీలో వందల సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. ఎల్లంపేట్ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ హవా ఇలాగే కొనసాగితే, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ చైర్పర్సన్ పీఠాన్ని దక్కించుకున్నట్లే అని పలువురు చర్చించుకుంటున్నారు. బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులు సైతం తమ తమ వార్డుల్లో ప్రజల వద్దకు వెళుతూ ప్రచారాన్ని ముమ్మరం చేశారు.



# చిన్నారుల మృతి తీరని లోటు

### బాధిత కుటుంబాలను పరామర్శించిన
### మాజీ జెడ్పీ చైర్మన్ డాక్టర్ తీగల అనితా రెడ్డి



**మహేశ్వరం, ఫిబ్రవరి 03, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం మండల పరిధిలోని కొత్వాల్చెరువు తండాలో చెరువులో పడి ఇద్దరు చిన్నారులు మృతి చెందిన ఘటనపై మాజీ జెడ్పీ చైర్మన్ డాక్టర్ తీగల అనితా హరినాథ్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం ఆమె బాధిత కుటుంబాలను పరామర్శించి, వారిని ఓదార్చారు. ఆడుకుంటూ ప్రమాదవశాత్తు చెరువులో పడి మరణించిన బద్రీనాథ్ (8), మోహన్ రామ్ (7) మృతదేహాలను చూసి అనితా రెడ్డి గారు చలించిపోయారు. చిన్నవయసులోనే ఇద్దరు చిన్నారులు అనంతలోకాలకు వెళ్లడం ఆ కుటుంబాలకే కాక, యావత్ గ్రామానికి తీరని లోటు అని ఆమె పేర్కొన్నారు. కుటుంబానికి అండగా ఉంటాం అని ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రుల పుట్టెడు దుఃఖాన్ని ఎవరూ తీర్చలేరని, వారికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలనికోరుకున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చెరువుల వద్ద రక్షణ చర్యలు (ఫెన్సింగ్ లేదా హెచ్చరిక బోర్డులు) ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు.

# అభివృద్ధి చేస్తా... ఆదరించండి

### - బిఆర్ఎస్ అభ్యర్థి శేరి పావని శివారెడ్డి
### - కారు గుర్తుకే ఓటెయ్యండి

**చేవెళ్ల, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి):** వార్డు సమగ్ర అభివృద్ధే తన లక్ష్యమని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శేరి పావని శివారెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వార్డులో విస్తృతంగా ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ప్రజలు ఆమెకు ఆత్మీయ స్వాగతం పలుకుతూ మద్దతు ప్రకటించారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా శేరి పావని శివారెడ్డి మాట్లాడుతూ... తనకు అవకాశం కల్పిస్తే వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలంటే కారు గుర్తుకే ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆశీర్వాదం, మద్దతుతో గులాబీ జెండా ఎగరేయడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. వార్డు అభివృద్ధి కోసం ఎప్పుడూ అందుబాటులో ఉంటానని ఆమె తెలిపారు.



# హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి

### - ఎస్ఐ రాజకుమార్



**కేశంపేట ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి )** రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పో వద్దంటే ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఎస్సై రాజ్ కుమార్ బైకు చోదకులకు సూచించారు. మంగళవారం మండల కేంద్ర ంలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేస్తున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెంట్ ధరించి మద్యం సేవించకుండా ప్రయాణం చేయాలని అతివేగం ప్రమాదకరమని సూచించారు. ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రయాణికులు బైకుచోదకులు సిబ్బంది పాల్గొన్నారు...





ఈ రోజు , tgoμs Hyd District president ఎం.బి. కృష్ణ యాదవ్ గారి ఆధ్వర్యములో , కోశాధికారి ఎం.వి. రమణ, డాక్టర్ క్రొత్త విద్యా సాగర్, శ్రీరామ్ ఈడీ మరియు రామచందర్ నాయక్ ఈసీ సభ్యులతో కలిసి, శ్రీమతి సి హెచ్. ప్రియాంక మేడమ్ ఐఏఎస్, ప్రత్యేక కార్యదర్శి ఐడపిఆర్ మరియు తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, టీజీఓఎస్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా డైరీ మరియు క్యాలెండర్ 2026ను అందజేశాము. ఈకార్యక్రమంలో జేడీలు జగన్, శ్రీనివాస్, మధు, కిరణ్మయి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డి పక్కా కమర్షియల్ కాండిడేట్

**-ఎల్లంపేట్ పురలో 18 వార్డులను కైవసం చేసుకుంటాం**

**- మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే**



**మేడ్చల్, ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి):** 18 వార్డులను గెలిచి ఎల్లంపేట్ మునిసిపల్ ఛైర్పర్సన్ పీఠాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే, ఎల్లంపేట్ మున్సిపల్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మల్లిపెద్ది సుధీర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం మేడ్చల్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మల్లీ పెద్ది సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. 24 వార్డులలో పూర్తి స్థాయిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు బి ఫామ్ ఇచ్చి ఎన్నికల బరిలో ఉంచినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో వారి వద్దకు తీసుకెళ్లి ఎన్నికల పోరులో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటామని అన్నారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి పక్క కమర్షియల్ కాండేట్ అని, ప్రజాసేవ చేసేందుకు ఆయన రాజకీయాల్లోకి రాలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో నాలుగు గ్యారెంటీలను ఇప్పటికే విస్తృత స్థాయిలో ఇస్తున్నామని, రానున్న రోజుల్లో మిగిలిన రెండు గ్యారెంటీలను కూడా అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మేడ్చల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉద్దండపురం సత్యనారాయణ, ఓబిసి చైర్మన్ గువ్వ రవి ముదిరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శంకర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు రామన్న గారి సంతోష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ కౌడె మహేష్ కురుమ, సురేందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సీట్ నోటీస్ కు కాంగ్రెస్ పార్టీకి ఎం సంబంధం

**సీఎం రేవంత్ రెడ్డి ని విమర్శించే స్థాయి**

**బిఆర్ఎస్ నాయకులకు లేదు**

**రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ**

**కనుమరుగు కావడం ఖాయం**

**మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ**

**నాయకుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్**



**మహేశ్వరం, ఫిబ్రవరి 03, (ప్రజా జ్యోతి)** సీట్ నోటీస్ కు కాంగ్రెస్ పార్టీకి ఎం సంబంధం అని మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్ ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ని విమర్శించే స్థాయి బిఆర్ఎస్ నాయకులకు లేదని కాకి ఈశ్వర్ అన్నారు. మహేశ్వరం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాకి ఈశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులకు సీఎం రేవంత్ రెడ్డి ని విమర్శించే స్థాయి. కాంగ్రెస్ పార్టీ కి సీట్ నోటీస్ కు పార్టీకి సంబంధం లేదని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, అన్నారు. మహేశ్వరం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాట్లాడుతూ బీఆర్ ఎస్ పార్టీ నాయకులకు సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి లేదన్నారు. చట్టం తన పని తాను చేస్తుందన్నారు. గత పది సంవత్సరాలుగా కెసిఆర్ పరిపాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలు, అందుతున్నాయన్నారు. గత 10 సంవత్సరాల మీ కాలంలో ఒక రేషన్ కార్డు. పేదలకు ఇండ్లు. ఉచిత కరెంట్. ఉచిత గ్యాస్. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేదలకు ఇందిరమ్మ ఇల్లు . ఉచిత కరెంట్. ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది ఇలా ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు చేశాము. ఇవన్నీ గుర్తుంచుకొని ఇప్పటికైనా మా పార్టీ పైన విమర్శలు చేసే అధికారం ధర్నాలు చేయడం ప్రజలను ఇబ్బందికి గురి చేయడం. ప్రజలను మభ్య పెట్టనందుకు నిరసనలు. బిఆర్ఎస్ పార్టీ మానుకోవాలని కానీ బి ఆర్ ఎస్ నాయకులకు కానీ కాంగ్రెస్ పార్టీపై మాట్లాడే అధికారం లేదని సవాల్ విసిరారు. ఇంకా చెప్పుకుంటూ పోతే మహేశ్వరం గ్రామంలో,దేవాదాయ,ప్రభుత్వ భూములను కబ్జా చేసి లే అవుట్ వేశారన్నారు. బీఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు మహేశ్వరం గ్రామంలో ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2 సంవత్సరాలలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. మహేశ్వరం లో బీఆర్ఎస్ ప్రభుత్వహయంలో కబ్జాలు జరిగాయన్నారు. మహేశ్వరంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సర్పంచిగా గెలిస్తే ఇలాంటి అక్రమాలు ఇంకెన్నో బయటికి తీస్తారని టిఆర్ఎస్ పార్టీ నాయకులు కుమ్మక్కై తన పార్టీ అభ్యర్థిని గెలిపించుకున్నారు. నేను ఓడిపోయిన ప్రజల కోసం ఎప్పుడు పోరాడుతూనే ఉంటానని కాకి ఈశ్వర్ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వత్తుల రఘుపతి, దేవాదాయ చైర్మన్ అల్లె కుమార్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎం ఏ జావిద్, అల్లే బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మండల చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్. ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా. సేవాదళ్ మహేశ్వరం మండల అధ్యక్షులు శెట్టి అశోక్. కాంగ్రెస్ పార్టీ నాయకులు గోల్కొండ సాంబయ్య. పుట్ల గారి చందు. గడగూటి మహేందర్ ముదిరాజ్. కాకి మల్లేష్ ముదిరాజ్. మోతే యాదయ్య. గగనం ఆంజనేయులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి గెలుపుతోనే మున్సిపల్ సమగ్ర అభివృద్ధి

**- ఓబిసి మోర్చా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్**

**- బిజెపి అభ్యర్థి అమృత రామచంద్రయ్య గెలుపు కోసం ప్రచారం చేసిన ఓబిసి మోర్చా అధ్యక్షుడు**



**చేవెళ్ల ఫిబ్రవరి 03(ప్రజా జ్యోతి):** మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి బిజెపి పార్టీతోనే సాధ్యమని ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ అన్నారు. మంగళవారం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 7 వ వార్డు కందవాడ, నారాయణదాసుగూడ ప్రాంతాల్లో ఎన్నికల సందడి నెలకొంది. బీజేపీ అభ్యర్థి వడ్డే అమృత రామచంద్రయ్య గెలుపు కోసం ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక ప్రజలను కలిసి పార్టీ విధానాలు, అభివృద్ధి హామీలను వివరించారు. ప్రచారంలో భాగంగా కాలనీల్లో తిరుగుతూ బీజేపీకి మద్దతు తెలపాలని ఓటర్లను కోరారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారానికి కట్టుబడి ఉంటామని హామీ ఇచ్చారు. వార్డులో మౌలిక సదుపాయాల అభివృద్ధి, శుభ్రత, రహదారులు, వీధి దీపాలు వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా బీజేపీ పాలనలో జరిగిన అభివృద్ధి పనులను ఉదాహరణగా చూపుతూ చేవెళ్లలో కూడా అదే మార్పు తీసుకురావాలని ప్రజలను ఆకాంక్షించారు. చేవెళ్ల మున్సిపాలిటీలో బీజేపీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుని పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేశాయి. అభ్యర్థి అమృత రామచంద్రయ్య మాట్లాడుతూ.. ప్రజలందరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తానని. అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు. కమలం పువ్వు గుర్తుకే ఓటు వేసి భారీ మెజారితో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కృష్ణ గౌడ్, డాక్టర్ వైభవ్ రెడ్డి, వెంకటేష్, మండల అధ్యక్షుడు మున్నూరు శ్రీకాంత్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చైన్ స్నాచింగ్ కేసులో నిందితుడి అరెస్టు చేసిన చందానగర్ పోలీసులు ఎస్ఓటి, సిసిఎస్ బృందం

**శేరిలింగంపల్లి,జనవరి 03 (ప్రజాజ్యోతి):** వృద్ధ మహిళలను లక్ష్యంగా చేసుకుని పట్టపగలు గొలుసు దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని చందానగర్ పోలీసులు, సైబరాబాద్ ఎస్ఓటీ, సీసీఎస్ బృందాలతో కలిసి అరెస్ట్ చేశామని చందానగర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో శేరిలింగంపల్లి ఏసీపీ సిహెచ్ వై. శ్రీనివాస్ కుమార్ తెలిపారు. చందానగర్ పోలీసులకు రెండు చైన్ స్నాచింగ్లకు సంబంధించి రెండు వేర్వేరు ఫిర్యాదులు అందాయన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ నెల 31వ తేదీ మధ్యాహ్నం బీహెచ్ఈఎల్ ఓల్డ్ ఎంఐజీ కాలనీ పరిధిలోని రామాలయం టెంపుల్ రోడ్డులో నడుచుకుంటూ వెళున్న 72 ఏళ్ల వృద్ధ మహిళ మెడలోని బంగారు గొలుసును తెంచుకుని నిందితుడు పరారయ్యాడన్నారు. అదే సమయంలో సమీపంలోనే మరో 73 ఏళ్ల వృద్ధ మహిళను అడ్డగించి ఆమె మెడలోని బంగారు గొలుసును లాక్కొని అక్కడి నుంచి పారిపోయాడు. సాంకేతిక ఆధారాల సాయంతో నిందితుడు రంగారెడ్డి జిల్లా లింగంపల్లి గోపినగర్‌కు చెందిన డి.రాజేష్ (32)గా గుర్తించామని తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని, చోరీకి గురైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. శేరిలింగంపల్లి జోన్ డీసీపీ సీహెచ్. శ్రీనివాస్, ఐపిసఎస్, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి పర్యవేక్షణలో శేరిలింగంపల్లి జోన్ అడిషనల్ డీసీపీ ఉదయ్ రెడ్డి నేతృత్వంలో ఈ కేసును ఛేదించారు. అతి తక్కువ సమయంలో కేసును ఛేదించి, నిందితుడిని అరెస్ట్ చేయడంతో పాటు చోరీ సొత్తును రికవరీ చేసిన సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.



# సైబర్ నేరాలు, పోక్సో చట్టం, యాంటీ ర్యాగింగ్ పై

## - జూనియర్ కాలేజీలో అవగాహన
## - ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సీతారాం



**మహేశ్వరం, ఫిబ్రవరి 03,(ప్రజా జ్యోతి)** విజిబుల్ అండ్ కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా కే సీతారాం , ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కొత్తగూడ గ్రామ పరిధిలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డయల్--112 వినియోగం, సైబర్ నేరాలు, పోక్సో చట్టం, యాంటీ ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, మహిళలకు సంబంధించిన నేరాలు వంటి ముఖ్యమైన అంశాలపై విద్యార్థినులకు విస్తృత అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఆపత్కాల పరిస్థితుల్లో డయల్--100,112 కి ఎలా సమాచారం ఇవ్వాలి, సైబర్ నేరాల నుంచి ఎలా జాగ్రత్తలు తీసుకోవాలి, పోక్సో చట్టం ద్వారా చిన్నారులకు లభించే రక్షణ, ర్యాగింగ్ మరియు ఈవ్ టీజింగ్ వంటి ఘటనలు జరిగినపుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాల్సిన అవసరం గురించి వివరించారు. అదేవిధంగా, మహిళల భద్రతకు పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని, ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని విద్యార్థినులకు సూచించారు. డ్రగ్స్ గాంజా వాటిపై కూడా అవగాహన కల్పించడం జరిగింది ఇలాంటి చెడు అలవాట్లకు వెళ్లకూడదని విద్యార్థులకు చెప్పడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో సీతారాం ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కందుకూరు పిఎస్,వి రాజు హెడ్ కానిస్టేబుల్,మహేష్, హేమంత్ సాయి కానిస్టేబుల్ కాలేజీ ప్రిన్సిపల్ మంగరాజు, మరియు సిబ్బంది విద్యార్థులు సుమారు 100 మంది పాల్గొన్నారు.

# ఇద్దరు పిల్లలతో ఇంటి నుండి వెళ్లిపోయిన మహిళ







**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి)** తన ఇద్దరు పిల్లలను తీసుకొని ఓ మహిళ ఇంటి నుండి వెళ్లిపోయి తిరిగిరాని సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం హయత్ నగర్ లోని ఆకాష్ నగర్ కాలనీలో నివసిస్తున్న అస్మా బేగం కు 12 సంవత్సరాల క్రితం సయ్యద్ హమీద్ తో వివాహం జరిగింది. వీరికి నలుగురు సంతానం. మదీనా బేగం(11) హాస్టల్లో ఉంటూ చదువుకుంటుంది. మిగిలిన ముగ్గురు పిల్లలు సయ్యద్ ఇబ్రహీం, సయ్యద్ ఫయాజ్, సయ్యద్ అద్నాన్ తల్లిదండ్రుల వద్దనే ఉంటున్నారు. ఈ క్రమంలో గత నెల 30న ఉదయం ఎనిమిది గంటల సమయంలో సయ్యద్ హమీద్ కుంట్లూరు దగ్గర తను పనిచేసే వెల్డింగ్ షాపుకు వెళ్లిపోయాడు. ఉదయం 10:20 నిమిషాల సమయంలో అస్మా బేగం తన తమ్ముడు సల్మాన్ కి ఫోన్ చేసి తాను పేరెంట్స్ టీచర్ మీటింగ్ కి వెళ్తున్నాను, తన కొడుకు ఇబ్రహీంను చూసుకోమని చెప్పి, తన వెంట సయ్యద్ ఫయాజ్, సయ్యద్ ఆద్నాన్ ను తీసుకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి వెళ్లిపోయింది. తరువాత సయ్యద్ హమీద్ తన పని ముగించుకొని ఇంటికి వచ్చేసరికి అస్మా బేగం తన ఇద్దరు పిల్లలు ఇంట్లో లేరు. ఇంట్లో ఉన్న మరో కుమారుడు ఇబ్రహీంను అమ్మ ఎక్కడికి వెళ్లింది అని అడగగా ఆటోలో వెళ్లిపోయింది అని సమాధానం చెప్పాడు. బంధువుల ఇళ్లల్లో పరిచయస్తుల వద్ద పరిసర ప్రాంతాలు వెతికిన ఫలితం లేకపోవడంతో సయ్యద్ హమీద్ హయత్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

## --రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
## - హైదర్షకోట్ కు చెందిన మాదాస్ కుర్వమ్మకు 10 లక్షల రూపాయల ఎల్ఓసీని అందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి)** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. అనారోగ్య కారణాలతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందిన రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 123 డివిజన్ లోని హైదర్షకోట్ గ్రామానికి చెందిన మాదాస్ కుర్వమ్మకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద 10 లక్షల రూపాయల ఎల్ఓసి పత్రాన్ని బండ్లగూడ జాగిర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి తో కలిసి మంగళవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో కూడా ముఖ్యమంత్రి సహాయ నిధి ఉండేది కానీ అది ఏ ఒక్కరికి సరిగా అందేది కాదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఒక్కరికి చేయూతనిచ్చే విధంగా ఆపదలో ఉన్న వారికి ఆదుకోవాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయనిధి గ్రామాలలో పేదవారికి కూడా అందజేయడం జరుగుతుందన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి లబ్ధిదారునికి అందే విధంగా కృషి చేస్తున్నారన్నారు. ఇంకా ఎవరికైనా రాకుంటే విడతల వారీగా లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భోగల శ్రీనివాస్, కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా నరసింహారావు 27వ వర్ధంతి



**కాప్రా జవహర్ నగర్ జనవరి 3 ( ప్రజా జ్యోతి)** జవహర్ నగర్ వ్యవస్థాపకులు, బిజెపి నాయకుడు, మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ కీర్తిశేషులు కారింగుల నర్సింగరావు గౌడ్ 27వ వర్ధంతి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం 11 గంటలకు కుటుంబ సభ్యులు, గౌడ సంఘం సభ్యులు, బంధువులు ,మిత్రులు, నగర ప్రజలు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి నగర ప్రముఖులు వివిధ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున హాజరై ఘనంగా నివాళులర్పించారు. నర్సింగరావు చేసిన ఎన్నో మంచి పనులను కొనియాడారు. కుటుంబ సభ్యులైన కారింగుల శంకర్ గౌడ్, కారింగుల రాజు గౌడ్, బిజెపి నాయకులు మాజీ కార్పొరేటర్ పానుగంటి బాబు, జోగారావు, అశోక్ గౌడ్, కృష్ణ గౌడ్, జ్ఞానేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయండి

## - కడమంచి ఆనంద్ గెలుపు ఖాయం
## - చేవెళ్ల మాజీ ఎంపీపీ మల్గారి విజయభాస్కర్ రెడ్డి



**చేవెళ్ల ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ పార్టీకే ఓటు వేసి అభ్యర్థులను గెలిపించాలని చేవెళ్ల మాజీ ఎంపీపీ మల్గారి విజయభాస్కర్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 17వ వార్డులో రాజకీయ వేడి రోజురోజుకూ పెరుగుతోంది. బీఆర్ఎస్ పార్టీ తరఫున కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీలో ఉన్న కడమంచి ఆనంద్ గెలుపు కోసం చేవెళ్ల మాజీ ఎంపీపీ మల్గారి విజయభాస్కర్ రెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు. వార్డులోని భగత్ సింగ్ నగర్, రంగారెడ్డి నగర్, సీపీఐ కాలనీలలో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 17వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సీనియర్ జర్నలిస్టుగా అనుభవం ఉన్న కడమంచి ఆనంద్ ప్రజాసేవ చేయాలనే మంచి ఉద్దేశంతో రాజకీయాల్లోకి రావడం శుభపరిణామమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలు అర్థం చేసుకుని పరిష్కరించే సామర్థ్యం ఆయనకు ఉందని అన్నారు. వార్డు సమగ్ర అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకే ఓటు వేసి ఆనంద్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. రోడ్లు, డ్రైనేజీలు, వీధిదీపాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి బీఆర్ఎస్ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని అభ్యర్థికి మద్దతు తెలుపుతున్నారు. ప్రచారంలో కటికే రమేష్,అనంత్ రెడ్డి,మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నరసింహారావు 27వ వర్ధంతి



**జవహర్ నగర్, జనవరి 3 ( ప్రజా జ్యోతి)** జవహర్ నగర్ వ్యవస్థాపకులు, బిజెపి నాయకుడు, మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ కీర్తిశేషులు కారింగుల నర్సింగరావు గౌడ్ 27వ వర్ధంతి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం 11 గంటలకు కుటుంబ సభ్యులు, గౌడ సంఘం సభ్యులు, బంధువులు , మిత్రులు, నగర ప్రజలు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి నగర ప్రముఖులు వివిధ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున హాజరై ఘనంగా నివాళులర్పించారు. నర్సింగరావు చేసిన ఎన్నో మంచి పనులను కొనియాడారు. కుటుంబ సభ్యులైన కారింగుల శంకర్ గౌడ్, కారింగుల రాజు గౌడ్, బిజెపి నాయకులు మాజీ కార్పొరేటర్ పానుగంటి బాబు, జోగారావు, అశోక్ గౌడ్, కృష్ణ గౌడ్, జ్ఞానేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మబండ ప్రధాన రహదారిలో ట్రాఫిక్ కష్టాలను నియంత్రించేందుకు కృషి

## రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి) :** ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజుల రామరం వరకు వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులను ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జిహెచ్ఎంసి అధికారులతో కలి సి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఎల్లమ్మబండ ప్రధాన రహదారిలో నిత్యం ట్రాఫిక్ సమస్య తో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని అన్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై 100 ఫీట్ రోడ్డు విస్తరణ చేపట్టడం జరుగుతుందని, విస్తరణ పనులు వేగంగా చేసి ఎల్లమ్మబండ ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు తొలగిస్తామని అన్నారు. అదేవిధంగా వివిధ శాఖల అధికారులు సమన్వ యం తో పనిచేసి రోడ్డు మధ్యలో అడ్డంకిగా ఉన్న ఎలక్ట్రికల్ స్థంబాలను త్వరితగతిన స్థాన భ్రంశం చేయాలని, రోడ్డు డివైడర్ మధ్యలో సుందరికరణ పనులు చేపట్టాలని, మౌలిక వసతుల కల్పనలో అలసత్వం ప్రదర్శించకుండా రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, గోపాల్, పోశెట్టిగౌడ్, సుధాకర్, ఎ.ఇ యుగంధర్ రెడ్డి, యుబిడి నాగరాణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ లు రద్దయ్యే వరకు పోరాడండి

**-సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రమోహన్**

**-పారిశ్రామిక ప్రాంతంలో సమ్మె విజయవంతం చేయండి**

**-ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు**




**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి)** నాలుగు లేబర్ కోడ్ లు రద్దయ్యే వరకు పోరాడండి అని సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ పిలుపునిచ్చారు. మంగళ వారం సిఐటియు జిల్లా అధ్యక్షుడు రుద్రకుమార్ అధ్యక్షత సిఐటియు రంగారెడ్డి జిల్లా కాటేదాన్ కార్యాలయంలో జరిగిన కార్మికుల సమావేశానికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, సిఐటీయు జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్వతాలు,చంద్రమోహన్ మాట్లాడుతూ కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలో పనిచేసే వేలాదిమంది కార్మికులు ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో పాల్గొని నాలుగు లేబర్ కోడ్లు రద్దయి వరకు పోరాడాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదని ఉద్యోగ భద్రత లేదని ఆయన వాపోయారు. కార్మిక చట్టాలను అమలు చేయకుండా పరిశ్రమ యాజమాన్యాలు కార్మికులతో ఎక్కువ గంటలు పనిచేయించి మోసం చేస్తున్నదని ఆయన విమర్శించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడులు తెచ్చి కార్మిక వర్గానికి సమ్మె చేసే హక్కు సంఘం పెట్టుకునే హక్కు బేరసారాల హక్కు లేకుండా చేసిందని 29 కార్మిక చట్టాలను లేకుండా చేసిందని ఆయన నాలుగు లేబర్ కోడులు రద్దయి వరకు ఈ పోరాటం కొనసాగుతుందని అన్నారు. అన్ని సంఘాల నాయకులు కార్మికులు ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి నర్సింహ్మారెడ్డి, ఏఐటీయూసీ నాయకులు జె విజయానంద్ గౌడ్, ఆనంద్ గౌడ్, సత్యం, వాణి కృష్ణ, సదనంద్ గౌడ్, రామచంద్రయ్య, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భాస్కర్, స్వామి. బిసిడబ్ల్యు నాయకురాలు కవిత, నరహరి, రాములు, నరేష్, ఇమ్రాన్,తిరుమలేష్, ప్రవీణ్,సచిన్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూ బోయినపల్లి న్యూ సిటీ కాలనీలో ఘనంగా వెంకటేశ్వర స్వామి రథయాత్ర

**-రథయాత్ర కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు, ప్రముఖులు**



**బోయినపల్లి, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్‌లో ప్రసిద్ధి చెందిన న్యూ బోయినపల్లి న్యూ సిటీ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పుష్కర 24వ బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం శ్రీ వెంకటేశ్వర స్వామి రథయాత్ర మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పురవీధుల్లో మంగళ వాయిద్యాల నడుమ, టపాసులు కాలుస్తూ, గరుడ సేవతో సాగిన ఈ రథయాత్ర భక్తుల గోవింద నామస్మరణలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపింది. అడుగడుగునా భక్తులు నీరాజనాలు సమర్పిస్తూ స్వామివారిని దర్శించుకున్నారు. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని రథయాత్రను కనుల పండువగా తిలకించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, బోర్డు మాజీ సభ్యురాలు జంపన విద్యావతి, రథ దాత సుమంత్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు తిరుమల పవన్ కుమార్ స్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అలాగే ఆలయ కమిటీ అధ్యక్షులు ఆర్. నారాయణ, ఉపాధ్యక్షులు రామ్మోహన్ రావు, కార్యదర్శి యాదయ్య, ఉప కార్యదర్శి అత్మానంద రెడ్డి, కోశాధికారి లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులు మోహన్ రావు, జగన్నాధం, నర్సింహా రావు, సాంబా శివ రావు, పెంటా రెడ్డి, ధర్మవీర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శ్రమ దోపిడిని పెంచుకునేందుకే బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్ లు తీసుకొచ్చింది

**-ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి యాదయ్య**

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి)** శ్రమ దోపిడిని పెంచుకునేందుకే బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్ లు తీసుకొచ్చిందని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి యాదయ్య అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ చౌరస్తాలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో లేబర్ కోడులను రద్దు చేయాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి యాదయ్య హాజరై వారు మాట్లాడుతూ యజమానులు కార్మికుల దోపిడీకి లేబర్ కోడ్ సాధనాలుగా ఉపయోగపడే విధంగా మోడీ ప్రభుత్వం రూపొందించిందని అన్నారు. కార్మిక చట్టాలను మార్చి వాటి స్థానంలో లేబర్ కోడ్ లను తీసుకురావడం ప్రధాన ఉద్దేశం కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా చేయడమే అని అన్నారు. లేబర్ కోడ్ లు ఆర్థిక నేరగాలకు మరింత బలాన్ని చేకూర్చే విధంగా తయారు చేశారని అన్నారు. దీనివలన దేశ అభివృద్ధికి, ప్రజల కొనుగోలు శక్తికి ఎవరోదంగా మారుతుందని అన్నారు. రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు వ్యాపారాలలోకి ప్రవేశించిన తర్వాత లేబర్ కోడ్ లాంటి చట్టాలను, కార్మికులకు వ్యతిరేకమైన చట్టాలుగా రూపొందించడంలో ప్రధాన పాత్ర పోషించారని అన్నారు. లేబర్ కోడ్ లు కార్మికుల ఉద్యోగ భద్రతకు, జీతాల పెరుగుదలకు తీవ్ర ఆటంకంగా మారుతాయి అని అన్నారు. ఉద్యోగ భద్రత లేని లేబర్ కోడ్ లను రద్దు చేసేంతవరకు పోరాటం ఆగదని అన్నారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. అనంతరం ఏఐటియుసి జిల్లా కార్యదర్శి జైపాల్




రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు నర్రగిరిలు మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులకు లేబర్ కోడ్ లు తీవ్ర నష్టాన్ని చేకూరుస్తాయి అని అన్నారు. స్వతంత్ర పోరాటం ముందు పోరాటం అనంతరం సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేయడం అంటే స్వతంత్ర పోరాట వీరులను అవమానపరచడమే అని అన్నారు. సంగటిత, అసంఘటిత రంగాల కార్మికులు పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నర్రగిరి,వినయ్ యుగంధర్ రెడ్డి, జగన్, సురేష్, జాస్వ, పెంటయ్య, రమేష్, ఆనంద్, బాల్ రాజ్, నరేందర్, నరసింహ, బాబు, సత్యం, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# హాంకాంగ్ అంతరిక్ష పరిశోధన కేంద్రం సందర్శనకు ఎంపికైన సాయి గ్రామర్ హై స్కూల్ విద్యార్థి సుజల్ సింగ్

**-ముగ్గురు కలకత్తా,మరో 9మంది బెంగళూరు కేంద్రాలకు ఎంపిక**




**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి)** హాంకాంగ్ లోని అంతర్జాతీయ అంతరిక్ష పరిశోధన కేంద్రం సందర్శనకు రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి డివిజన్ పద్మశాలిపురంలోని సాయి గ్రామర్ హై స్కూల్ విద్యార్థి సుజల్ సింగ్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీ లక్ష్మీ తెలిపారు. హైదరాబాద్ నగరంలోని నాలెడ్జ్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (క్యాట్ ) అకాడమి ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో సాయి గ్రామర్ హైస్కూల్ విద్యార్థి టాప్ టెన్ లో మొదటి ర్యాంకు సాధించి హాంకాంగ్ అంతరిక్ష పరిశోధన కేంద్రానికి ఎంపికైనట్లు వివరించారు. దీంతోపాటు టాలెంట్ టెస్ట్ లో మంచి ప్రతిభ కనబర్చిన ముగ్గురు విద్యార్థులు కె. వీర్, పి. లాస్య శ్రీ, హిమాన్స్ భుయాన్ లు ఢిల్లీ, కలకత్తా లోని జాతీయ అంతరిక్ష పరిశోధన కేంద్రం సందర్శనకు, మరో 9 మంది బెంగుళూరులోని జాతీయ అంతరిక్ష పరిశోధన కేంద్ర సందర్శనకు ఎంపిక కాగా, మరో 14 మంది విద్యార్థులు హైదరాబాదులోని బిర్లా ప్లాంటేరియం సందర్శనకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ అంతరిక్ష పరిశోధన కేంద్రాలకు తమ పాఠశాల నుండి ఎంపికైన 27 మంది విద్యార్థులను పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు శ్రీలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులను భావిశాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్న క్యాట్ అకాడమి చైర్మన్ డాక్టర్ అన్వర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్యాట్ అకాడమీ నిర్వహించే టాలెంట్ టెస్టులో తమ పాఠశాల నుండి ప్రతి సంవత్సరము హాంకాంగ్, కలకత్తా, బెంగళూరు అంతరిక్ష పరిశోధన కేంద్రాలకు విద్యార్థులు పెద్ద ఎత్తున ఎంపికైతున్నారని, హాంకాంగ్ అంతరిక్ష కేంద్రానికి గత ఐదు సంవత్సరాలుగా తమ పాఠశాల తరఫున విద్యార్థులు ప్రాతినిధ్యం వహిస్తున్నందుకు తమకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.




# డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్లు స్థానికులకే ఇవ్వాలి

**-హైదర్ షాకోట్ డివిజన్‌లో మౌలిక వసతులు కల్పించాలి**

**--బండ్లగూడ జాగిర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి**

**-హైదర్ షాకోట్ డివిజన్‌లో సమస్యలు, ఇందిరమ్మ ఇండ్లపై ఎమ్మెల్యేకు వినతి**

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి)** డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్లు స్థానికులకే ఇవ్వాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గ్రేట్ హైదరాబాద్ పరిధిలోని 123 డివిజన్ హైదర్ షాకోట్ లో మౌలిక వసతులు కల్పించాలని, అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు స్థానికులకే కేటాయించాలని కోరుతూ మంగళవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి కాలనీవాసులు, స్థానిక నాయకులతో కలిసి కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బైరాగి గూడా నుండి డిస్కవరీ స్కూల్ వెళ్లే రహదారి పూర్తిగా గుంతల మయంగా మారిందని అన్నారు. అక్కడ నివాసముంటున్న కాలనీలోని ప్రజలు రావడానికి పోవడానికి ఎంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాబట్టి సిసి రోడ్డు వేయాలని అన్నారు. డివిజన్ పరిధిలో ఎంతోమంది పేదలు ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇందిరమ్మ ఇండ్లు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లను స్థానికులకే కేటాయించాలని అన్నారు. అదేవిధంగా సాయి హర్ష కాలనీలో మౌలికవస్తులు సీసీ రోడ్లు



అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించాలని కోరడం జరిగిందన్నారు. దీనికి వెంటనే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సానుకూలంగా స్పందిస్తూ అధికారులతో చర్చించి వెంటనే పనులు జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సానుకూలంగా స్పందించడంతో కాలనీవాసులు ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించి, బుకే అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భోగాల శ్రీనివాస్, రాంప్రసాద్, కుమార్, సాయి హర్ష కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలకు అడ్డాగా తుక్కుగూడ జిహెచ్ఎంసి

**ఎలాంటి అనుమాతులు లేకుండానే**
**అక్రమ షెడ్ల నిర్మాణాలు**
**మున్సిపల్ నుండి జిహెచ్ఎంసి కావడంతో**
**పట్టించుకోని అధికారులు**
**టిపిఓ ను సంప్రదించగా నాకు తెలియదు అంటూ సమాధానం**
**జిహెచ్ఎంసి కమిషనర్ సుమన్ రావుకు ఎన్నిసార్లు సంప్రదించిన సమాధానం లేదు**
**అక్రమ నిర్మాణాలపై వెంటనే శంషాబాద్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలి**





**మహేశ్వరం ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి)** అక్రమ నిర్మాణాలకు అడ్డాగా తుక్కుగూడ జిహెచ్ఎంసి మారిందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. తుక్కుగూడ జిహెచ్ఎంసి పరిధిలో శ్రీశైలం జాతీయ రహదారి ఇమామ్ కూడా లో అక్రమంగా పెద్ద ఎత్తున షెడ్లు నిర్మాణం జరుగుతున్నాయి వాటికి ఎలాంటి అనుమాతులు లేకున్నా ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణం జరుగుతున్నాయి ఇదంతా జరుగుతున్న జిహెచ్ఎంసి అధికారులు పట్టించుకోకపోవడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. తుక్కుగూడ మున్సిపల్ నుండి జిహెచ్ఎంసి కావడంతో తుక్కుగూడ మున్సిపల్ కార్యాలయంలో అధికారులు ఎవరూ లేకపోవడం ఇదే అదునుగా అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి ఇదంతా జరుగుతున్న తరుణంలో అక్రమ నిర్మాణాలకు అనుమాతులు ఉన్నాయని టిపిఓ రఘునాధ్ అడగగా నాకు తెలియదు అంటూ తెలుసుకుంటానని సిబ్బందిని పంపిస్తాను అంటూ సమాధానం ఇచ్చారు. జిహెచ్ఎంసి కమిషనర్ సుమన్ రావుకు ఫోన్లో సంప్రదించగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగిస్తున్నారు. తుక్కుగూడ జిహెచ్ఎంసి లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ స్పందించి వెంటనే అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# పాలమాకుల చెరువులో యదేచ్చగా మట్టినింపుతూ ఆక్రమణ

**-స్థానికుల సమాచారంతో చెరువు వద్దకు చేరుకున్న సర్పంచ్ కోటేశ్వర్ గౌడ్**
**-రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు**
**-పనులు నిలిపివేసిన రెవెన్యూ, పంచాయతీ అధికారులు**
**-పాలమాకుల చెరువులో మట్టి నింపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి**
**-పాలమాకుల సర్పంచ్ కటుకూరి కోటేశ్వర్ గౌడ్**



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి)** తమకు కాదేది కబ్జాకు అనర్హం అనే రీతిలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకుల చెరువులో జెసిబిలు, టిప్పర్లతో మట్టిని పోసి కబ్జాకు యాత్నిస్తున్నారు. వెంటనే సమాచారం అందుకున్న పాలమాకుల గ్రామ సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్ చెరువు వద్దకు చేరుకోవడంతో యదేచ్ఛగా టిప్పర్ల సాయంతో మట్టిని చెరువులో పోసి ఆక్రమిస్తున్నారని గుర్తించారు. వెంటనే రెవెన్యూ, పంచాయతీ అధికారులకు సమాచారం ఇవ్వడంతో హుటా హుటిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహిపాల్ రెడ్డి, శంషాబాద్ ఎంపీఓ రమేష్ గౌడ్ తమ సిబ్బందితో చేరుకున్నారు. అక్కడ జరుగుతున్న మట్టి పనులను నిలిపివేశారు. చెరువులో మట్టి నింపుతున్న వారి వివరాలను సేకరించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ కటుకూరి కోటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఉన్న పురాతన చెరువు పాలమాకుల చెరువు అని ఆ చెరువు నీటితో నిండుకుండలా ఉందన్నారు. అయినా కొందరు వ్యక్తులు ఏకంగా జెసిపి, టిప్పర్ల సాయంతో మట్టిని తీసుకువచ్చి చెరువులని ఎఫ్టీఎల్ లో మట్టిని పోసి చెరువును కబ్జా చేస్తున్నారన్నారు. రెవెన్యూ, పంచాయతీ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వచ్చి పనులు నిలుపు వేయడం జరిగిందన్నారు. ఇకముందు మరోసారి ఇలాంటి పని చేయకుండా వెంటనే మట్టి పోస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని పాలమాకుల చెరువును కాపాడాలని డిమాండ్ చేశారు.





## దోమల సమస్య నివారణ కార్యక్రమం నిర్వహించిన మిర్యాలప్రితం

**- శంకర్ నగర్ భవానిపురం లో దోమల నివారణ పాగింగ్ నిర్వహించిన మిర్యాల ప్రీతం**

**శేరిలింగంపల్లి, జనవరి 03 (ప్రజాజ్యోతి):** మిర్యాల ప్రీతం శంకర్‌నగర్, న్యూ శంకర్‌నగర్, ఎన్.బి.ఆర్ ఎన్‌క్లేవ్, భవానీపురంలో దోమల నివారణ ఫాగింగ్ కార్యక్రమం నిర్వహించిన మిరియాల ప్రీతం. చశీదానగర్ డివిజన్లో శంకర్‌నగర్, న్యూ శంకర్‌నగర్, ఎన్.బి.ఆర్ ఎన్‌క్లేవ్ భవానీపురం ప్రాంతాల్లో దోమల సమస్య తీవ్రంగా ఉండటంతో దోమల నివారణ కోసం ఫాగింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు మిర్యాల ప్రీతం తమ సొంత నిధులతో చేపట్టారు. ఈ ప్రాంతాల్లో దోమల వ్యాప్తి కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో చేపట్టిన ఈ చర్య ఉపశమనం కలిగించిందని స్థానికులు తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా ఇలాంటి కార్యక్రమాలు అవసరమని పేర్కొన్నారు. ఫాగింగ్ కార్యక్రమం ద్వారా దోమల స మస్య తగ్గుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దొరబాబు, పార్వత్ రెడ్డి, రఘు, శ్రీనివాస్ రెడ్డి, నరేష్, శివ, సాయిబాబా చందు, కాలనీవాసులు పాల్గొన్నారు.



## అప్పుల బాధతో ఓ యువకుడు ఆత్మహత్య



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి) :** అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్, ఇంద్ర హిల్స్ శంషిగూడలో స్నేహితుతో పాటు కలిసి నివాసముంటున్న జితేందర్ యాదవ్ (26) ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల తన సోదరి వివాహం జరగడంతో అప్పులు అయ్యాయి. వాటిని తీర్చలేక మరికొంత అప్పులు చేయవలసి వచ్చింది. దీంతో అప్పుల బాధతో మనస్తాపం చెంది ఫ్యాన్ కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నాయి బ్రాహ్మణ సంఘం అభివృద్ధికి ఐక్యత అవసరం

**నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్**



**బోయినపల్లి, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి):** అందరూ ఐక్యతగా ఉండి నాయి బ్రాహ్మణ సంఘం అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ అన్నారు. మంగళవారం ఓల్డ్ బోయినపల్లిలో నాయి బ్రాహ్మణ సంఘం కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో నాయి బ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్. శివకుమార్, కార్యదర్శిగా సజ్జల కుమార్, కోశాధికారిగా మల్లేష్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి జాతీయ, రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఆవకు జగదీష్, చుక్క నర్సింహులు హాజరుకాగా, కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని నూతన కమిటీ సభ్యులకు శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, విజయం సాధించిన నూతన కమిటీ పాత--కొత్త కమిటీలతో సమన్వయం చేసుకుంటూ సంఘం అభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు. సంఘం అభివృద్ధిలో తన వంతు పాత్ర ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. గత 15 ఏళ్లుగా నాయి బ్రాహ్మణ సంఘం తన వెన్నంటి నిలబడి తన విజయానికి కారణమైందని గుర్తు చేస్తూ, సంఘానికి ఏ సమస్య వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు యాదగిరి, చిరంజీవి, మోహన్, లక్ష్మీనారాయణ, లక్ష్మణ్, ఆంజనేయులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యం

**- ముస్లిం గ్రేవ్‌యార్డ్‌లో సొంత నిధులతో విద్యుత్ పోల్స్ ఏర్పాటు: ముద్దం నరసింహ యాదవ్**



**బోయిన్‌పల్లి, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని, అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ ముస్లిం మత పెద్దలు, గ్రేవ్‌యార్డ్‌లో షబ్-ఎ-బారాత్ సందర్భంగా విద్యుత్ సౌకర్యం కల్పించాలని కార్పొరేటర్‌ను కోరగా, ఆయన తక్షణమే స్పందించారు. తన సొంత నిధులతో సుమారు లక్ష రూపాయల వ్యయంతో ముస్లిం గ్రేవ్‌యార్డ్‌లో 20 ఎలక్ట్రికల్ పోల్స్ ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా మజీద్ ప్రెసిడెంట్ మీర్ మజార్ హుస్సేన్ మాట్లాడుతూ, మైనారిటీ నాయకులకు ఏ సమస్య వచ్చినా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఉన్నారన్న భరోసా తమకు ఉందని అన్నారు. కార్పొరేటర్ సొంత నిధులతో ముస్లిం గ్రేవ్‌యార్డ్‌లో విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేయించినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ పనిలో సహకరించిన విద్యుత్ శాఖ అధికారులు, జీహెచ్ఎంసీ, రామ్‌కీ సిబ్బందికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జవహర్‌నగర్ వ్యవస్థాపకుడు నర్సింగరావు గౌడ్ వర్ధంతి కార్యక్రమం



**కాప్రా, ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి)**జవహర్‌నగర్ వ్యవస్థాపకులు క్రీ.శే. కారింగుల నర్సింగరావు గౌడ్ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో 21 డివిజన్ మాజీ కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ గొడుగు వేణు ముదిరాజ్ పాల్గొన్నారు. అలాగే నాయకులు బూడిద వెంకటేష్, బాషేపల్లి రమేష్ చారి, దయాకర్ చారి, నందు గౌడ్, డాక్టర్ నరసింహ చారి, రాజు యాదవ్, సాయి కృష్ణ, గజ్వేల్ శంకర్ తదితరులు పాల్గొని నర్సింగరావు గౌడ్ గారి సేవలను స్మరించుకున్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

## తెలంగాణ రాష్ట్రప్రభుత్వం విద్యకు వైద్యానికి అధిక ప్రాధాన్యత

**- టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యకు, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ఈ రంగాల్లో నిధుల కేటాయింపుకు లోటు లేదని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. ఆయన మంగళవారం స్థానిక నాయకులతో కలిసి కూకట్ పల్లి లోని జూనియర్ డిగ్రీ కళాశాలను సందర్శించారు. ప్రిన్సిపాల్ వెంకటయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కాలేజీలో నెలకొన్న సమస్యలను రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. కళాశాలలో మొత్తం 3,400 మంది విద్యార్థులు చదువుతున్నారని వీరికి భవనాల కొరత తీవ్రంగా ఉందన్నారు. ఎప్పుడో 20 ఏళ్ల నాడు నిర్మించిన పాత భవనాలే తప్ప మళ్ళీ కొత్త భవనాలు నిర్మించలేదని దీంతో విద్యార్థులను అకామిడేట్ చేయడం ఇబ్బందికరంగా తయారైంది అన్నారు. వెంటనే స్టూడెంట్స్ అందరికీ సరిపోయిన రీతిలో కొత్త భవనాలను నిర్మించాల్సి ఉందన్నారు. దీనిపై రమేష్ సానుకూలంగా స్పందించారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి నిధులు ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, తాము వేణు, సతీష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, గంధం రాజు, కృష్ణరాజు పుత్, మైకేల్, వినోద్, రంగమోహన్, ఫణి కుమార్, అరవింద్, గోపాల్ చౌదరి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి గెలుపు అభివృద్ధికి మలుపు

**- బిజెపి అభ్యర్థి కరికే మీనాక్షి సత్యనారాయణ**



**చేవెళ్ల ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి):** బిజెపి గెలుపు 3వ వార్డు అభివృద్ధికి మలుపు అని బిజెపి అభ్యర్థి కరికే మీనా క్షి సత్యనారాయణ అన్నారు. మంగళవా రం వార్డులో బిజెపి నేతలతో ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడు తూ.. మీ ఇంటి కూతురిగా వస్తున్న ఆశీం-ర్వదించి దీవించండి అన్నారు. వార్డు ప్రజల సహకారంతో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చి దిద్దుతానన్నారు. ప్రజలందరికీ ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తానన్నారు. బిజెపి ప్రభుత్వం పట్టణ అభివృద్ధికి కృషి చేస్తుందని పట్టణ అభివృద్ధి బిజెపితోనే సాధ్యమన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధికి కేంద్రం నిధులు మంజూరు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నిధులు అన్ని తప్పుడు సంకేతాలు ఇస్తుందన్నారు. బిజెపి గెలుపుతో వార్డు అభివృద్ధి మరింత సాధ్యమన్నారు. బిజెపి పార్టీకి ఓటేసి భారీ మెజార్ తో గెలిపించాలని కోరారు.

# మంచినీటి రిజర్వాయర్ల పనులు వేగవంతం చేయాలి

**- హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎండీ అశోక్ రెడ్డితో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ భేటీ**



**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గంలో ప్రజల మంచినీటి సమస్యను శాశ్వతంగా నివారించే ఉద్దేశంతో నిర్మించనున్న మంచినీటి రిజర్వాయర్ల పనులను వెంటనే ప్రారంభించాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ కోరారు. మంగళవారం ఖైరతాబాద్‌లోని హెచ్ఎండబ్ల్యూఎస్ ప్రధాన కార్యాలయంలో ఎండీ అశోక్ రెడ్డితో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలో నిర్మించనున్న మంచినీటి రిజర్వాయర్ల పనులను ఆలస్యం లేకుండా మొదలు పెట్టాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ సూచించారు. దీనికి స్పందించిన హెచ్ఎండబ్ల్యూఎస్ ఎండీ అశోక్ రెడ్డి, రేపే డైరెక్టర్ స్థాయి అధికారులతో క్షేత్రస్థాయిలో పర్యటన చేపట్టి పనులు త్వరగా ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే, వీలైనంత తొందరగా రిజర్వాయర్ల నిర్మాణం పూర్తయ్యేలా ప్రత్యేకంగా పర్యవేక్షిస్తామని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలకు దీర్ఘకాలికంగా మంచినీటి సమస్య నుంచి ఉపశమనం లభిస్తుందని ఎమ్మెల్యే శ్రీగణేష్ పేర్కొన్నారు.

# దయచేసి గుడ్డిగా ఓటు వేయకండి కులం కాదు గుణం చూడండి

**- ఆపదలో సంపత్తిలో పక్కన నిలబడే వ్యక్తిని చూడండి**

**- 9వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి ముదిగొండ సురేష్ యాదవ్**



**మొయినాబాద్ ఫిబ్రవరి 03 ( ప్రజా జ్యోతి)** మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో 9వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి ముదిగొండ సురేష్ యాదవ్ ఓటర్లకు భావోద్వేగపూరితమైన పిలుపునిచ్చారు. "దయచేసి గుడ్డిగా ఓటు వేయకండి, కులాన్ని కాదు గుణాన్ని చూడండి" అంటూ ప్రజలను ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. సురేష్ యాదవ్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనదని, అది వ్యక్తి భవిష్యత్తును మాత్రమే కాదు వార్డ్ అభివృద్ధిని కూడా నిర్ణయిస్తుందని అన్నారు. కేవలం పార్టీ పేరు లేదా కుల ఆధారంగా కాకుండా, ప్రజల మధ్య ఉండి సేవ చేసిన వ్యక్తిని గుర్తించి ఓటు వేయాలని సూచించారు. ఆపద వచ్చినప్పుడు పరిగెత్తుకుంటూ వచ్చి నిలబడే వ్యక్తి ఎవరో ప్రజలే ఆలోచించాలన్నారు. తాను గతంలోనూ 9వ వార్డ్ ప్రజల సమస్యలపై స్పందించానని, తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక సమస్యల పరిష్కారానికి కృషి చేశానని తెలిపారు. పేద కుటుంబాల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉండి, అవసరమైనప్పుడు ఆర్థి కంగా, మానసికంగా సహా యం చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నా యని చెప్పారు. "సంపత్‌లో మాత్ర మే కాదు, ఆపదలో కూడా మీ పక్కన నిలబడే నాయకుడిని నేనే" అని సురేష్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజల నమ్మకమే తన బలం అని, అధికారం కాదు సేవే తన లక్ష్యమని స్పష్టం చేశారు. 9వ వార్డ్ అభివృద్ధి కోసం నిజాయితీగా పనిచేసే అవకాశాన్ని ఇవ్వాలని, ఆలోచించి, అవగాహనతో ఓటు వేయాలని ముదిగొండ సురేష్ యాదవ్ ప్రజలను విజ్ఞప్తి చేశారు.

# ఆశీర్వదించండి.. అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తా

**- బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దేవులపల్లీ శ్రీనివాస్ రెడ్డి**



**చేవెళ్ల ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి):** ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ అభ్యర్థి దేవులపల్లీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం వార్డులో గడప గడపకు తన మద్దతు దారులతో ప్రచారం నిర్వహించి కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అభివృద్ధి చేస్తా.. ఆదరించండి. వార్డు అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేయాలని ఉద్దేశంతోనే ఉద్యమ పార్టీ బిఆర్ఎస్ నుంచి పోటీ చేస్తున్నానని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలు అందని ఇల్లు లేదని ప్రస్తుతం సంక్షేమ పథకాల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రజలంతా బిఆర్ఎస్ పార్టీ రావాలని కోరుకుంటున్నారని మరోసారి కెసిఆర్ సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ అభివృద్ధి బి ఆర్ ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ప్రజలంతా ఆలోచించి ఓటు వేయాలని అభివృద్ధి చేసే పార్టీలను గెలిపించాలన్నారు. వార్డులో రోడ్లు అండర్ డ్రైనేజ్ వీధిదీపాల ఏర్పాటుకు మొదటి ప్రాధాన్యత ఇస్తానన్నారు. ప్రజల మద్దతు ఉంటే వార్డు అభివృద్ధి సాధ్యమని తెలిపారు. వార్డు ప్రజలంతా కారు గుర్తుకే ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

## మద్యం మత్తులో ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి) :** తాగిన మత్తులో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మూసా పేట లో నివాసం ఉండే మహ్మద్ అమీనులిస్ లాం (38) భార్య, ముగ్గురు పిల్లలతో నివాసం ఉంటూ కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. తాగుతూ భార్య తో గొడవ పడుతూ ఉండేవాడు. సోమవారం రాత్రి తాగి వచ్చి భార్యతో గొడవ పడటంతో ఆమె పుట్టింటికి వెళ్లింది. ఉదయం పిల్లలు స్కూల్ కి వెళ్లేందుకు ఇంటికి వచ్చి చూడగా ఉరేసుకుని చనిపోయి కనిపించాడు. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# బాపునగర్ ఈద్గా ను స్థానికవాసులతో కలిసి పర్యవేక్షించిన

## - కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, జనవరి 03 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల బాపునగర్ లోని ముస్లిం మైనారిటీలకు సంబంధించిన ఈద్గా ను ముస్లిం మత పెద్దల ఆహ్వానం మేరకు పాల్గొని పరిశీలించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఈద్గా ఒకేసారి వేల సంఖ్యలో ప్రజలను ఏకం చేస్తుందని ఇది కుల, మత, ఆర్థిక వ్యత్యాసాలు లేకుండా అందరూ భుజం భుజం కలిపి ప్రార్థించేలా చేస్తూ.. సామాజిక సమానత్వాన్ని చాటే ఒక పవిత్రమైన ప్రదేశమని పేర్కొన్నారు. ఈద్గా ను కాపుడుకునే భాద్యత మనందరిపై ఉందని ఎవరు అపోహాలకు గురవద్దని ఏ చిన్న సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సహకారంతో సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అందులో భాగంగా తాను కార్పొరేటర్ గా గెలిచిన వెంటనే ముస్లిం సోదరుల కొరకు ఈద్గా ఆవరణలో స్టోన్ ఫ్లోరింగ్ వేయించానని, అది ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్నందున సీసీ ఫ్లోరింగ్ వేయిస్తానని హామీ ఇచ్చారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని ఈద్గాను, కబురుస్తాన్ లలో పరిశుభ్రత పాటించాలని పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని సంబంధిత జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి ప్రత్యేక చొరవ తీసుకొని శుభ్రం చేసే కార్యక్రమం చేపట్టామని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాలైన సీసీ రోడ్డు, స్ట్రీట్ లైట్స్, వాటర్ సప్లై తదితరాలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించానని, సాధ్యమైనంత త్వరగా పనులను ప్రారంభించి పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాకీర్, ఇక్బాల్, రాజ్ కుమార్, ఆజాం, గఫర్, జావేద్, ఖాదర్ ఖాన్, అశోక్, షేబాజ్ యాబా, టిల్లు, తాహెర్, దస్తగిర్, అలీం, అజాజ్, షకీల్, రియాజ్, ముక్రం, షాకీర్, గౌస్, ఖలీం, మహేష్ చారీ, ముంతాజ్ బేగం స్థానిక ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సంత్ రవిదాస్ మహారాజ్ జయంతి వేడుకలు



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్ మోచి బస్తీలో శ్రీ సంత్ రవిదాస్ మహారాజ్ 649 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిలుగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ హాజరై ప్రత్యేక పూజా ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ పగడాల బాబు రావు, జిల్లా గోపాల్, ప్రభాకర్ గౌడ్, గరిగె తుకారాం, ఇనుగంటి రాజు, జైరాజ్, అరుణ్ ,కృష్ణ, వినోద్, నరేష్, సంజయ్, సంఘం ప్రతినిధులు కొండిబ, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# చుక్కాపూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన



**తలకొండపల్లి ఫిబ్రవరి03 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామ పంచాయతీలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను గ్రామ సర్పంచ్ మాకం వీరేశలింగం, డిఈ శైలజ, ఏఈ వీరేంద్రచక్రిలు మంగవారం సందర్శించారు. కొందరు లబ్దిదారులకు నిర్మాణ బిల్లుల డబ్బులు రావడం లేదని ఫిర్యాదులు రావడంతో డిఈ, ఏఈలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను సర్పంచ్ మాకం వీరేశలింగంతో కలిసి పర్యవేక్షణలో తెలుసుకున్నారు. లబ్దిదారుతో డిఈ ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఉన్న సమస్యలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లావణ్యశ్రీనివాస్, వార్డు సభ్యులు గుద్దేటి విష్ణు, దేశం శ్రీధర్ రెడ్డి, కాడిగే లావణ్య చంద్రకుమార్, కాడిగే రాకేష్, కమఠం శేఖర్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# గండిపేట మండలంలో అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు కొరడా

### కోకాపేటలో ప్రభుత్వ భూమిలో నిర్మించిన నిర్మాణాలను జెసిబిలతో పోలీస్ బందోబస్తు మధ్య కూల్చివేతలు

### ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు

### --గండిపేట తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని గండిపేట తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం కోకాపేట లోని సర్వేనెంబర్ 147 లో 320 గజాల ప్రభుత్వ భూమిలో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని ఫిర్యాదు రావడంతో గండిపేట తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలతో మంగళవారం గండిపేట డిప్యూటీ తహసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, రెవిన్యూ సిబ్బందితో పోలీస్ బందోబస్తుతో వెళ్లి జెసిబిల సహాయంతో అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఎవరు ఆక్రమించిన నిర్మాణాలు చేపట్టిన కఠిన చర్యలు తీసుకోని నిర్మాణాలను కూల్చి వేయడం జరుగుతుందన్నారు. కూల్చి వేసిన స్థానంలో మరోసారి ఆక్రమణలు చేసిన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మండలంలో ఎక్కడ ప్రభుత్వ భూములు ఆక్రమించిన నిర్మాణాలు చేపట్టిన తహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సూచించారు.

# ఒలింపియాడ్‌లో సత్తా చాటిన శ్రీ చైతన్య బిఎస్ రావు, మౌలాలి విద్యార్థులు..



**కాప్రా, ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి):** శ్రీ చైతన్య టెక్నో స్కూల్ --బిఎస్ రావు భవన్ మౌలాలి బ్రాంచ్ విద్యార్థులు ఒలింపియాడ్ క్యాట్ లెవెల్--2 పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ పరీక్షల్లో 11 మంది విద్యార్థులు క్యాష్ అవార్డులు సాధించగా, 42 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్ గెలుచుకున్నారు. అలాగే 25 మంది విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు లభించాయి. నాలెడ్జ్ అప్టిట్యూడ్ టెస్ట్‌లో గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులలో అత్యుత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థులను జోనల్ ఏజీఎం కృష్ణ ఆర్ఐ, కోఆర్డినేటర్ శ్రీరామ్, జయపాల్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ ప్రిన్సిపాల్ శ్రీమతి మల్లిక, డీన్ సతీష్, ఇన్‌చార్జులు ఉమా, రేణుక విద్యార్థులకు అవార్డులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల పట్టుదల వల్లే ఇలాంటి అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# భువనేశ్వర్‌లో ఐదు రోజుల పర్యటనను ప్రారంభించిన పీఐబీ హైదరాబాద్ మీడియా ప్రతినిధుల బృందం



**హైదరాబాద్, ఫిబ్రవరి 3:** హైదరాబాద్‌లోని పత్రికా సమాచార కార్యాలయం (పీఐబీ) ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన ఆరుగురు సభ్యుల మీడియా ప్రతినిధుల బృందం సోమవారం ఒడిశాలోని భువనేశ్వర్‌లో ఐదు రోజుల పర్యటనను ప్రారంభించింది. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కీలక అభివృద్ధి పథకాలపై మీడియా బృందానికి అవగాహన కల్పించడంతో పాటు ఒడిశా సాంస్కృతిక, వారసత్వ ప్రాముఖ్యతను వెలుగులోకి తీసుకురావడం ఈ పర్యటన ప్రధాన ఉద్దేశం. ఈ బృందానికి పీఐబీ, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) అడిషనల్ డైరెక్టర్ జనరల్ శ్రీ అఖిల్ కుమార్ మిశ్రా, ఇతర అధికారులు ఘనస్వాగతం పలికారు. మొదటి రోజున భువనేశ్వర్‌లోని పీఐబీ కార్యాలయాన్ని ప్రతినిధుల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా ఏడీజీ శ్రీ అఖిల్ కుమార్ మిశ్రా ఒడిశాలోని మీడియా రంగం.. పీఐబీ, సీబీసీ చేపడుతున్న వివిధ ప్రచార, అవగాహన కార్యక్రమాల గురించి వివరించారు. రెండో రోజున మీడియా బృందం సీఎస్ఐఆర్‌కు చెందిన మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ ఇనిస్టిట్యూట్‌ను (సీఎస్ఐఆర్--ఐఎంఎంటీ) సందర్శించింది. సంస్థ చేపడుతున్న పరిశోధనలు, ప్రయోగశాల సౌకర్యాలు, ఖనిజ– పదార్థ సాంకేతిక రంగాలలో అందిస్తున్న సహకారం గురించి అక్కడి శాస్త్రవేత్తలు మీడియా ప్రతినిధులకు వివరించారు. ప్రధాన శాస్త్రవేత్త కాళీ సంజయ్ మాట్లాడుతూ.. కీలకమైన ఖనిజాల రంగంలో భారత్‌ను స్వయంసమృద్ధిగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం విధానపరమైన, వ్యూహాత్మక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కృషిలో సీఎస్ఐఆర్–ఐఎంఎంటీ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఒడిశా కళలు, సంస్కృతి, హస్తకళల గురించి తెలుసుకోవడానికి మీడియా బృందం 'కళా భూమి' మ్యూజియాన్ని సందర్శించింది. ఫిబ్రవరి 6వ తేదీ వరకు కొనసాగనున్న ఈ పర్యటనలో కేంద్ర ప్రభుత్వ సంస్థలు, సాంస్కృతిక వారసత్వ ప్రదేశాలను ఈ మీడియా ప్రతినిధుల బృందం సందర్శించనుంది.



# రాంపూర్ గ్రామా అభివృద్ధే మా అంతిమ లక్ష్యం

**-సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్**



**తలకొండపల్లి ఫిబ్రవరి03 (ప్రజాజ్యోతి):** రాంపూర్ గ్రామాన్ని అన్ని అంగుళాలలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ అన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామపంచాయతీలో గల విద్యుత్ దీపాల సమస్యలపై ఆరా తీసి విద్యుత్ దీపాలు వేయించారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న బోరు మోటార్లపై సెక్రటరీ రమేష్‌ను అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ మాట్లాడుతూ.. .గ్రామంలో ఉన్న ప్రతి ఇంటికి మంచినీరు అందేలా చూడాలని సిబ్బందికి తెలిపారు. గ్రామంలో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం కోసం కృషి చేస్తామని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ రమేష్ నాయక్,పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# దేవాలయాల అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలి

**- గట్టుఇప్పలపల్లి సర్పంచ్ జీనుకుంట్ల చంద్రశేఖర్**



**తలకొండపల్లి ఫిబ్రవరి03 (ప్రజాజ్యోతి):** దేవాలయాల అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని గట్టుఇప్పలపల్లి సర్పంచ్ జీనుకుంట్ల చంద్రశేఖర్ తెలిపారు. తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయం చుట్టూ ఉన్న సమస్యలను పరిష్కరించి దేవాలయం వద్ద ఎల్ఈడి లైటు రెండు రూపేయ లైట్లు వాటికి సంబంధించిన కరెంట్ వైర్లను సర్పంచ్ అందజేయడం మంగళవారం సమకూర్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాటల్లాడుతూ..దేవాలయాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని వారు కోరారు. గ్రామంలోని దేవాలయాల అభివృద్ధికి ఎల్లప్పుడు తమదైన శైలిలో సహాయ సహకారాలు అందజేస్తామని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవ యూత్ ప్రెసిడెంట్ జీనుకుంట్ల భాస్కర్,కోల్ల రామస్వామి శివాజీ,రాజు, జోలం వెంకటయ్య,కళ్యాణ్ కర్ అరుణ్ కుమార్,బంగారు గడ్డ నాగరాజ్,మహేష్,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవ చేస్తా... ఆశీర్వదించండి

**- బీఆర్ఎస్ అభ్యర్థి డప్పు సువర్ణ చందు**

**- 2వ వార్డులో ప్రచార జోరు పెంచిన బీఆర్ఎస్**



**చేవెళ్ల, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి):** ప్రజాసేవ చేయాలని ఉద్దేశంతోనే టిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్నానని ప్రజలంతా ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి డప్పు సువర్ణ చందు అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 2 వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డప్పు సువర్ణ చందు ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేశారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుసుకుని తమకు ఒక అవకాశం ఇవ్వాలని, ప్రజాసేవకు కట్టుబడి పనిచేస్తానని హామీ ఇస్తున్నారు. వార్డులో ఉన్న సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సౌకర్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు. వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రచారంలో పాల్గొన్నారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని డప్పు సువర్ణ చందు ఓటర్లను కోరారు.

# హిమాయత్‌నగర్ 10వ వార్డ్ కౌన్సిలర్‌గా ముదిగొండ మంజుల రవి యాదవ్

**-గ్రామ అభివృద్ధి చూసి ఓటు వేయండి**

**-పతి గల్లీలో సీసీ రోడ్లు వేశాం**



**మొయినాబాద్ ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి )** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్‌నగర్ 10వ వార్డ్‌లో ఎన్నికల వాతావరణం ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా 10వ వార్డ్ కౌన్సిలర్‌గా సేవలందిస్తున్న ముదిగొండ మంజుల రవి యాదవ్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. మాటలకన్నా పనితోనే ప్రజల విశ్వాసం సంపాదించాలన్నదే తన విధానమని ఆయన పేర్కొంటూ, “గ్రామ అభివృద్ధిని చూసి ఓటు వేయండి” అని ఓటర్లను కోరారు. ముదిగొండ మంజుల రవి యాదవ్ మాట్లాడుతూ, తన పదవీకాలంలో హిమాయత్ నగర్ గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేశామని తెలిపారు. ముఖ్యంగా ప్రతి గల్లీలో సీసీ రోడ్లు వేసి, వర్షాకాలంలో బురద, ధూళి సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం అందించామని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచి, తాగునీటి సరఫరాను క్రమబద్ధీకరించడం ద్వారా ప్రజలకు కనీస సౌకర్యాలు అందించామని వివరించారు. అదేవిధంగా గ్రామంలో ఉన్నదేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపామని చెప్పారు. ఆలయాల మరమ్మతులు, పరిసరాల పరిశుభ్రత, మౌలిక సదుపాయాల కల్పన ద్వారా భక్తులకు సౌకర్యాలు పెంచినట్లు తెలిపారు. అలాగే గ్రామపంచాయతీ భవన అభివృద్ధి కోసం చేపట్టిన పనులు గ్రామ పరిపాలనను మరింత సక్రమంగా నడిపేందుకు దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. పారిశుధ్య కార్యక్రమాలు, వీధి దీపాల ఏర్పాటు, చెత్త సేకరణను క్రమబద్ధం చేయడం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు గ్రామ ముఖచిత్రాన్ని మార్చాయని రవి యాదవ్ అన్నారు. ప్రజల నమ్మకమే తన బలం అని, అభివృద్ధి అనేది కాగితాలపై కాదు ప్రజల జీవితాల్లో కనిపించాలన్నదే తన ఆశయమన్నారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని, అభివృద్ధి ప్రస్థానాన్ని కొనసాగించే అవకాశం ఇవ్వాలని హిమాయత్‌నగర్ 10వ వార్డ్ గ్రామ ప్రజలను ముదిగొండ మంజుల రవి యాదవ్ విజ్ఞప్తి చేశారు

# గండిపేట మండలంలో అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు కొరడా

**- కోకాపేటలో ప్రభుత్వభూమిలో నిర్మించిన నిర్మాణాలను జెసిబిలతో పోలీస్ బందోబస్తు మధ్య కూల్చివేతలు**

**- ప్రభుత్వభూములలో అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు**

**-గండిపేట తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని గండిపేట తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం కోకాపేట లోని సర్వేనెంబర్ 147 లో 320 గజాల ప్రభుత్వ భూమిలో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని ఫిర్యాదు రావడంతో గండిపేట తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలతో మంగళవారం గండిపేట డిప్యూటీ తహసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, రెవిన్యూ సిబ్బందితో పోలీస్ బందోబస్తుతో వెళ్లి జెసిబిల సహాయంతో అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఎవరు ఆక్రమించిన నిర్మాణాలు చేపట్టిన కఠిన చర్యలు తీసుకోని నిర్మాణాలను కూల్చి వేయడం జరుగుతుందన్నారు. కూల్చి వేసిన స్థానంలో మరోసారి ఆక్రమణలు చేసిన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మండలంలో ఎక్కడ ప్రభుత్వ భూములు ఆక్రమించిన నిర్మాణాలు చేపట్టిన తహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సూచించారు.



# అభివృద్ధి పనులే కాంగ్రెస్‌కు పట్టం కడతాయి

**-మేడ్చల్ మల్కాజిగిరి డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్**



**శామీర్ పేట్, ఫిబ్రవరి 03,(ప్రజాజ్యోతి)** రెండేళ్లలో రాష్టంలో చేసిన అభివృద్ధి పనులే కాంగ్రెస్‌కు పట్టం కడుతాయని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. మంగళవారం మూడుచింతలపల్లి, అలియాబాద్ మున్సిపాలిటీలలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు,రిటర్నింగ్ అధికారులకు అధికారికంగా బి--ఫారంలను సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మూడు చింతలపల్లి, అలియాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నదని పేర్కొన్నారు. అభివృద్ధి--సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. పార్టీ అభ్యర్థులు ప్రజల మధ్యకు వెళ్లి స్థానిక సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సిములు యాదవ్, మూడుచింతలపల్లి మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జ్ తోటకూర అజయ్ యాదవ్, అమర్ సింగ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందాడి అంజిరెడ్డి,అలియాబాద్, మూడుచింతల పల్లి మున్సిపాలిటీల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్, తుంకి రమేష్,వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి,అఖిలేష్ రెడ్డి, బస్వరెడ్డి, కార్యకర్తలు, అభ్యర్థుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా మద్దతు ప్రకటించారు.

# ఎల్లంపేట్ చైర్పర్సన్ అభ్యర్థి.. నా కళాశాల విద్యార్థి!

**-కాంగ్రెస్ ప్రభుత్వంపై మల్లారెడ్డి ఘాటు విమర్శలు**

**-ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ జోరు**

**-అభ్యర్థుల తరపున ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రచారం**



**మేడ్చల్, ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి):** ఎల్లంపేట్ మునిసిపల్ ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ జోరు పెంచింది. ఎమ్మెల్యే మల్లారెడ్డి మున్సిపాలిటీలోని 24 వార్డుల్లో ఇప్పటికే విస్తృతంగా ప్రచార సభలు, కార్నర్ మీటింగ్లను ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేస్తున్నారు. అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించడమే కాకుండా వీలు దొరికినప్పుడల్లా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణల వర్షం కురిపిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రాకమందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక నెరవేర్చడం లేదని మండిపడుతున్నారు. కెసిఆర్ హయాంలో వ్యాపారాలు, రియల్ ఎస్టేట్ ఊపులో ఉండగా, ప్రస్తుతం రాష్ట్రంలో అవి దివాలా తీసాయని మల్లారెడ్డి అంటున్నారు.

**అభ్యర్థుల తరపున ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రచారం**

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్లంపేట్ లోని సోమారం, రావల్ కోల్ గ్రామాలలో ఎమ్మెల్యే మల్లారెడ్డి రోడ్ షో, కార్నర్ మీటింగ్లను భారీ ఎత్తున జన సమీకరణ చేపట్టి నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల తరఫున ఎమ్మెల్యే మల్లారెడ్డి విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. బిఆర్ఎస్ అభ్యర్థులైన 1వ వార్డు లతా మహేందర్, 2వ వార్డు కిషన్ నాయక్, 3వ వార్డు నవీన హరత్ రెడ్డి, 7వ వార్డు కుమార్, 9వ వార్డు రజిత రాజేందర్ నాయక్ ల తరపున ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రచారం చేసి వార్డు ప్రజలందరూ బిఆర్ఎస్ అభ్యర్థులకు ఓట్లు వేసి భారీ మెజారిటీతో ఆశీర్వదించాలని కోరారు. తమ పార్టీ అభ్యర్థులందరూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులని అన్నారు. అభివృద్ధి కోసం పని చేసే నాయకులకు ప్రజలు ఓట్లేసి గెలిపించాలని ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. సామాన్య ఆటో డ్రైవర్ ను బిఆర్ఎస్ పార్టీ తరఫున కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో నిలిపిన ఘనత తమకే దక్కుతుందని చెప్పారు.

**ఎల్లంపేట్ చైర్పర్సన్ అభ్యర్థి.. నా కళాశాల విద్యార్థి!**

ఎల్లంపేట్ మున్సిపల్ చైర్పర్సన్ అభ్యర్థి శ్రీదేవి నాయక్ తన విద్యా సంస్థల్లోనే బీటెక్ పూర్తి చేసిందని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మంగళవారం రావల్ కోల్ లో నిర్వహించిన కార్నర్ మీటింగ్లో చెప్పారు. మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు నుండి పోటీ చేస్తున్న శ్రీదేవి నాయక్ ను ప్రజలందరూ భారీ మెజారిటీతో ఓటేసి గెలిపించాలని మల్లారెడ్డి అభ్యర్థించారు. ఉన్నత చదువులు చదువుకున్న యువతి ఎల్లంపేట్ మున్సిపల్ చైర్పర్సన్ అవ్వాలంటే ప్రజలు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. చదువుకున్న వారు రాజకీయాల్లో ఉంటే ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి, పరదర్శక పాలన విస్తృతంగా ఉంటాయని ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నరు.

# గడ్డం లక్ష్మీ వెంకట్ రెడ్డి -- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

**-కాంగ్రెస్ పార్టీ టికెట్లను అమ్ముకుంటోంది గడ్డం వెంకట్ రెడ్డి ఆరోపణ**

**-సీనియర్ నాయకులను పక్కనపెట్టి నిన్న మొన్న వచ్చినవారికి టికెట్లు ఇవ్వడం సరికాదు**

**-సురంగల్ 13వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా గడ్డం లక్ష్మీ వెంకట్ రెడ్డి**



**మొయినాబాద్: ఫిబ్రవరి 03( ప్రజా జ్యోతి)** మున్సిపాలిటీ పరిధిలో సురంగల్ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత అసంతృప్తి తీవ్రంగా వ్యక్తమవుతోంది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం లక్ష్మీ వెంకట్ రెడ్డి పార్టీ అధిష్టానంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పార్టీ టికెట్ల పంపిణీలో అన్యాయం జరుగుతోందని, డబ్బు ప్రభావంతోనే టికెట్లు ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. గడ్డం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, సంవత్సరాలుగా పార్టీ కోసం పనిచేసిన సీనియర్ నాయకులను పక్కన పెట్టి, నిన్న మొన్న పార్టీలో చేరిన వారికి టికెట్లు ఇవ్వడం ఎంతమాత్రం సరికాదని అన్నారు. పార్టీని నమ్ముకుని కష్టకాలంలో నిలబడ్డ కార్యకర్తలకు న్యాయం జరగకపోతే కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. టికెట్లు అమ్ముకుంటున్నాయన్న ఆరోపణలు పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయని, ఇలాంటి నిర్ణయాల వల్ల ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై నమ్మకం తగ్గే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. పార్టీ బలోపేతం కావాలంటే త్యాగాలు చేసిన వారిని గౌరవించి, ప్రజల్లో గుర్తింపు ఉన్న నాయకులకు అవకాశం ఇవ్వాలని సూచించారు. ఈ నేపథ్యంలో సురంగల్ 13వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా గడ్డం లక్ష్మీ వెంకట్ రెడ్డి బరిలోకి దిగారు. ప్రజల ఆశీర్వాదంతో, ప్రజా సమస్యలపై నేరుగా పోరాడే నాయకుడిగా తాను ముందుకు సాగుతానని తెలిపారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం వంటి మౌలిక సమస్యల పరిష్కారమే తన ప్రధాన అజెండా అని స్పష్టం చేశారు. పార్టీ కంటే ప్రజలే ముఖ్యమని పేర్కొన్న గడ్డం లక్ష్మీ వెంకట్ రెడ్డి, సురంగల్ 13వ వార్డ్ ప్రజలు తనకు మద్దతు ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు,

# యెన్కెపల్లి 11వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి డప్పు ఆనంద్

**- ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి**

**-గ్రామంలో అభివృద్ధి చేసే నాయకుడిని ఎన్నుకోండి**



**మొయినాబాద్ ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి)**మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో యెన్కెపల్లి 11వ వార్డులో ఎన్నికల ప్రచారం వేగంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా 11వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి డప్పు ఆనంద్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. మాటలకే పరిమితం కాకుండా పనితో చూపించే నాయకత్వం అవసరమని ఆయన పేర్కొన్నారు. డప్పు ఆనంద్ మాట్లాడుతూ, యెన్కెపల్లి గ్రామంలో తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం వంటి మౌలిక సమస్యలు ఇంకా పూర్తిగా పరిష్కారం కాలేదని అన్నారు. తాను కౌన్సిలర్గా ఎన్నికైతే ఈ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి శాశ్వత పరిష్కారాలు తీసుకొస్తానని హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలను నేరుగా తెలుసుకుని అధికారులతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి పనులు చేపడతానని తెలిపారు. గ్రామంలో నిజాయితీగా పనిచేసే, అభివృద్ధి చేసే నాయకుడిని ఎన్నుకోవడం ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతి సమస్యపై స్పందించే వ్యక్తిగా తాను నిలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో యెన్కెపల్లి 11వ వార్డ్ ప్రజలు ఉంగరం గుర్తుకు ఓటు వేసి డప్పు ఆనంద్ను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గ్రామ భవిష్యత్తు కోసం సరైన నిర్ణయం తీసుకోవాలని,

# చిలుకూరు 1వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి శశికళ శివశంకర్

**సింహం గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి**



**మొయినాబాద్ ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి)**మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో చిలుకూరు 1వ వార్డులో ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా 1వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలోకి దిగిన శశికళ శివశంకర్ ఓటర్లను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజల సమస్యలే తన అజెండా అని పేర్కొంటూ, వార్డు అభివృద్ధికి తనను ఆశీర్వదించాలని కోరారు. శశికళ శివశంకర్ మాట్లాడుతూ, 1వ వార్డులో తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక సమస్యలు ఇంకా పరిష్కారం కావాల్సి ఉందని అన్నారు. తాను కౌన్సిలర్గా ఎన్నికైతే ఈ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి శాశ్వత పరిష్కారాలు తీసుకొస్తానని హామీ ఇచ్చారు. మహిళలు, యువత, వృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందేలా అధికారులతో సమన్వయం చేసుకుని పనిచేస్తానని, కార్యాలయాల చుట్టూ తిరగకుండా వార్డులోనే సమస్యలు పరిష్కరించే విధంగా అందుబాటులో ఉంటానని ఆమె స్పష్టం చేశారు. పారిశుధ్యం మెరుగుపరచడం, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే తన లక్ష్యమన్నారు. చిలుకూరు 1వ వార్డు అభివృద్ధి కోసం నిజాయితీగా పనిచేసే అవకాశం ఇవ్వాలని, రానున్న ఎన్నికల్లో సింహం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శశికళ శివశంకర్ ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆశీర్వాదంతో వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

## నిరుపేద ఇంటి నిర్మాణానికి సిమెంట్ అందజేత




**తలకొండపల్లి ఫిబ్రవరి03 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన చిల్కం భాస్కర్ ఇంటి నిర్మాణం ఇటీవల చేపట్టారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా ఇంటి నిర్మాణ పనులు సకాలంలో పూర్తికాక ఇబ్బందులు పడుతున్న విషయం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అనుచరులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి కృష్ణ వెంటనే స్పందించి నిరుపేద కుటుంబానికి చెందిన చిల్కం భాస్కర్ ఇంటి నిర్మాణానికి మంగళవారం 30బస్తాల సిమెంట్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువకులు తదితరులు ఉన్నారు.

# అజీజ్ నగర్ 6వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి బండ్లగూడెం శ్రీధర్

**ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి**



**మొయినాబాద్ ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి )**మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అజిత్నగర్ 6వ వార్డులో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఈ సందర్భంగా 6వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి బండ్లగూడెం శ్రీధర్కు మద్దతుగా గుంటి విజయ్ చంద్ర మాట్లాడారు. ప్రజల సమస్యలపై నేరుగా స్పందించే నాయకుడిగా శ్రీధర్కు గుర్తింపు ఉందని ఆయన పేర్కొన్నారు. బండ్లగూడెం శ్రీధర్ గెలిస్తే వార్డ్ అభివృద్ధికి కొత్త దిశ లభిస్తుందని, యువత, మహిళలు, పేదల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తారని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసే వ్యక్తిగా ఆయన నిలుస్తారని అన్నారు. రానున్న ఎన్నికల్లో అజిత్నగర్ 6వ వార్డ్ ప్రజలు ఉంగరం గుర్తుకు ఓటు వేసి బండ్లగూడెం శ్రీధర్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గుంటి విజయ్ చంద్ర విజ్ఞప్తి చేశారు.

# ఎల్లంపేట చైర్‌పర్సన్.. పీఠం బిఆర్ఎస్ "దే"

### -గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుంది

### - ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



**మేడ్చల్, ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి):** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని సోమారం, రావల్ కోల్ వార్డులలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏండ్లు అధికారంలో ప్రజలకు మంచినీటి సౌకర్యం, 24 గంటల విద్యుత్ సౌకర్యం, రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైందని అన్నారు. గ్రామాలలో మంచినీటి సమస్య తీవ్రతరం కావడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల్లో ఓటు ఎలా అడుగుతారని ప్రశ్నించారు. పొరపాటున కాంగ్రెస్ పార్టీకి ఓటేసి తప్పు చేశామని ప్రజలు భావిస్తున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన శ్రీదేవి నాయక్ తమ పార్టీ చైర్మన్ అభ్యర్థిగా భారీ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి ఇంచార్జ్ మహేందర్ రెడ్డి, ఎలక్షన్ ఇంచార్జ్ వెంకట్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ యాదవ్, దయానంద్ యాదవ్, నవీన్ రెడ్డి, మద్దుల శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, హరత్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్, రాగ జ్యోతి, రాజ్ కుమార్, రఘుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ఆశీర్వదించండి... అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటా!

### -ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టండి

### -కాంగ్రెస్ పార్టీ చైర్ పర్సన్ అభ్యర్థి దేవర సమత వెంకట్‌రెడ్డి



**చేవెళ్ల ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి):**ప్రజలు ఆశీర్వదించి 16 వ వార్డు కౌన్సిలర్ గా గెలిపిస్తే అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానని కాంగ్రెస్ పార్టీ చైర్ పర్సన్ అభ్యర్థి దేవర సమత వెంకట్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దేవర సమత వెంకట్ రెడ్డి ఇంటింటికి ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగిస్తున్నారు. ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ తమకు ఒక్క అవకాశం ఇవ్వాలని, అభివృద్ధి పనుల ద్వారా ప్రజల రుణం తీర్చుకుంటానని హామీ ఇస్తున్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కార దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అభివృద్ధి చేసే కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని ప్రజలను కోరారు. నన్ను గెలిపిస్తే వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు. ప్రజాసేవ చేయడమే తన లక్ష్యమన్నారు. ఇప్పటికీ గ్రామంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. ప్రజలందరికీ అందుబాటులో ఉండే వ్యక్తిని చూసి ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరారు. వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. చేవెళ్ల మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# అభివృద్ధి కోసం ఓటెయ్యండి

### -బిఆర్ఎస్ అభ్యర్థి నాగలక్ష్మి ఇంటింటి ప్రచారం

### -వార్డ్ నెంబర్ 1 లో విజయం సాధిస్తా

### -బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ధనసిరి నాగలక్ష్మి





తాండూరు ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి :- వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ లో జరగనున్న కౌన్సిలర్ ఎన్నికలలో ఒకటో నెంబరు వార్డు నుంచి పోటీ చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ధనసిరి నాగలక్ష్మి తనకి ఓటు వేయాలని వార్డు ప్రజలను కోరుతు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం రోజు సెయింట్ మేరీ ఉన్నత సమీపంలోని ప్రజలను కలిసి కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. వార్డు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అండ దండాలతో తను విజయం సాధిస్తాననే నమ్మకం తనకు కలిగిందన్నారు. వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే విధంగా పనిచేస్తానని చెప్పారు. ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికలలో తనను గెలిపించడం కోసం మీరందరూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ప్రచార కార్యక్రమానికి 1వ నంబర్

## సేవకుడిగా వస్తున్న.. ఆశీర్వదించి గెలిపించండి

### - బిజెపి అభ్యర్థి అత్తెలి మనీషా అనంత్ రెడ్డి



**చేవెళ్ల ఫిబ్రవరి 03(ప్రజా జ్యోతి):**సామాజిక సేవలో ముందున్నా.. ప్రజా సేవకు అంకితమౌతా.. ఒక్కసారి అవకాశం ఇచ్చి 12 వ వార్డ్ కౌన్సిలర్ గా గెలిపించాలని బిజెపి అభ్యర్థి అత్తెలి మనీషా అనంత్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సందర్భంగా అత్తెలి మనీషా అనంత్ రెడ్డి మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికల్లో తమను ఒక్కసారి ఆశీర్వదించి 12 వ వార్డ్ కౌన్సిలర్ గా గెలిపిస్తే.. ప్రజాసేవకు అంకితమౌతామని కోరుతున్నారు. 12 వ వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని, అన్ని రంగాల్లో వార్డును అభివృద్ధి పరచి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. బిజెపి పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.

## వికారాబాద్ జిల్లాలో మోడల్ స్కూల్ అడ్మిషన్లు

### - విద్యాశాఖ అధికారి రేణుకా దేవి



**వికారాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి03(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా పరిధిలోని అన్ని మోడల్ స్కూళ్లలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి 6వ తరగతి ప్రవేశాల తోపాటు 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఉన్న మిగిలిన ఖాళీలను అడ్మిషన్ టెస్ట్ ద్వారా భర్తీ చేయనున్నట్లు జిల్లా విద్యాధికారి రేణుకా దేవి తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు 28.01 .2026 నుండి 28.02.2026 వరకు ఽఽఽ.స్త్రఎఽ.వశ్రీఖఅస్త్రుఖఆఖ.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అడ్మిషన్ టెస్ట్ 19.04 .2026 న నిర్వహించబడుతుందని. 6వ తరగతికి ఉదయం 10.00 గంట ల నుండి 12.00 గంటల వరకు, 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు మధ్యాహ్నం 2.00 గంటల నుండి 4.00 గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. పరీక్ష ఫీజు వివరాలు ఒసి విద్యార్థులకు రూ.200, ఎస్సీ ఎస్టీ, బిసి పీడబ్ల్యూడి( పిహెచ్ సి) ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు రూ.125 మాత్రమే అని తెలిపారు. ఇచ్చిన గడువులో అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాధికారి కోరారు.

## ట్రాన్స్‌జెండర్‌లకు ఆర్థిక పునరావాస పథకం దరఖాస్తుల ఆహ్వానం

### - - జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి



**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 03(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లాలోని ట్రాన్స్‌జెండర్ వ్యక్తులకు తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక పునరావాస పథకం కింద ఒక్కో యూనిట్‌కు రూ.75,000 చొప్పున 100 శాతం సబ్సిడీతో మంజూరు చేయనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారిణి బి.కృష్ణవేణి తెలిపారు. ఈ పథకం కింద జిల్లాకు రెండు యూనిట్లు కేటాయించగా, అర్హులైన ట్రాన్స్‌జెండర్‌ల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు అవసరమైన ధ్రువపత్రాలతో కలెక్టరేట్ కాంప్లెక్స్‌లోని మహిళలు, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల, ట్రాన్స్‌జెండర్స్ శాఖ జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం (రూమ్ నెం. ఎస్9 ఎస్10)లో దరఖాస్తు ఫారం తీసుకొని సమర్పించాల్సిందిగా సూచించారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే వారు 18 నుంచి 55 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలి. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలు మించకూడదని తెలిపారు. గత ఐదు సంవత్సరాల్లో ఎలాంటి ప్రభుత్వ సబ్సిడీలు పొందని వారు మాత్రమే అర్హులని స్పష్టం చేశారు. సంబంధిత రంగంలో అనుభవం లేదా శిక్షణ పొందిన వారికి ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు.

## మునిసిపల్ ఎన్నికల నిర్వహణపై పోలీసు శాఖ పూర్తిస్థాయి సంసిద్ధంగా ఉంది

### - జిల్లా ఎస్పీ స్నేహమెహ్రా



**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 03(ప్రజా జ్యోతి):** మునిసిపల్ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర డీజీపీ ఆధ్వర్యంలో మంగళవారం ఆన్‌లైన్ విధానంలో నిర్వహించిన ఒరియెంటేషన్, ట్రైనింగ్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సమయంలో చేపట్టాల్సిన భద్రతా చర్యలు, శాంతిభద్రతల పరిరక్షణ, చట్ట అమలు అంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో మునిసిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు పోలీస్ బందోబస్తు, ఫ్లాగ్ మార్చ్‌లు, గస్తీ చర్యలు చేపడతామని పేర్కొన్నారు. అసాంఘిక శక్తులు, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన నిఘా ఉంచుతామని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం, నగదు, బహుమతుల పంపిణీపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పరిగిలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్



**పరిగి, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో పరిగి డీఎస్పీ శ్రీనివాస్, పరిగి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో శాంతిభద్రతలను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తిగా సిద్ధంగా ఉందని ప్రజలకు భరోసా కల్పించడమే ఈ ఫ్లాగ్ మార్చ్ లక్ష్యమని తెలిపారు. పరిగి పట్టణంతో పాటు సున్నిత ప్రాంతాల్లో పోలీసులు కవాతు నిర్వహించమని, అదేవిధంగా ఎన్నికల కోడ్‌ను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలు ఎలాంటి భయాందోళనలకు లోను కాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో అసాంఘిక చర్యలు, మద్యం అక్రమ రవాణా, నగదు పంపిణీ వంటి వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పరిగి, కుల్కచెర్ల, దోమ పోలీస్ స్టేషన్‌లకు చెందిన ఎస్.ఐలు, పరిగి సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది, ఏఆర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

### సైధల్ పూర్ గ్రామ సర్పంచ్ ఉద్దాల లలితా జైపాల్



**మోమిన్ పేట ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి )**మోమిన్ పేట. మండల పరిధిలోని సైధల్ పూర్ గ్రామానికి చెందిన కావాలి బాలమ్మ అనారోగ్యానికి గురై మంగళవారం మృతిచెందడంతో ఈ విషయం తెలుసుకున్న సైదుల్లాపూర్ గ్రామ సర్పంచ్ ఉద్దాల లలితా జైపాల్ మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం గ్రామస్తులతో కలిసి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కుమార్, మోహన్, ఆనంద్, పురుషోత్తం, సాయన్న, రాజారావు, ఆశయ్యా, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే న్యాయ సమ్మతంగా పరిష్కరించాలి

### - జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 03(ప్రజా జ్యోతి):** జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో ఆమె నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై తక్షణమే విచారణ చేసి న్యాయసమ్మతంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎస్పీ ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, నిర్లక్ష్యం లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజల కు అందుబాటులో ఉంటుందని, భయపడకుండా తమ సమస్యలను పోలీసులకు తెలియజేయాలని ఎస్పీ సూచించారు. ప్రజావాణి ద్వారా పోలీస్-- ప్రజల మధ్య స్నేహపూర్వక వాతావరణం ఏర్పడి సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయని ఆమె పేర్కొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ గణ విజయం సాధిస్తుంది

**-కాంగ్రెస్ అభ్యర్థుల విజయం ఖాయం**

**-మున్సిపల్ పీఠంపై ఆశలు వదులుకున్న బిఆర్ఎస్ పార్టీ!**

**-తాండూరు ఎమ్మెల్యే బీఎంఆర్**



**తాండూరు ఫిబ్రవరి 3ప్రజా జ్యోతి :-** తాండూరు పురపాలక సంఘం ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి దీమా వ్యక్తం చేశారు. మంగళవారం రోజు తాండూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాండూరు పురపాలక సంఘంలోని 36 వార్డులలో గెలుపొందే అభ్యర్థులకే పార్టీ టికెట్లు కేటాయించామని చెప్పారు.అభ్యర్థుల ఎంపీకలో కూడ కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటిస్తూ బీసీలకు 15 స్థానాలు, మైనారిటీలకు 09 స్థానాలు, ముదిరాజ్ సామాజిక వర్గానికి 05, కుర్వ సామాజిక వర్గానికి 01, గౌడ సామాజిక వర్గానికి 01, బ్రహ్మణ సమాజానికి 01, వైశ్యులకు 01, వీరశైవులకు 04, ఎస్టీ సామాజిక వర్గానికి 01, ఎస్సీ సామాజిక వర్గానికి 03, ఉప్పరి సామాజిక వర్గానికి 01, మున్నూర్ కాపులకు 03, రెడ్డి సామాజిక వర్గానికి 01 ఇలా అన్ని వర్గాలకు సమన్యాయం చేసి జరిగేలా పార్టీ అభ్యర్థులను గుర్తించామని చెప్పారు. ఎన్నడూ లేని విధంగా అన్ని సామాజిక వర్గాలలో అభ్యర్థులు పోటీలో ఉండడంతో ఎవరికి కూడా ఇబ్బంది కలగకుండా న్యాయం జరుగుతుందని భావిస్తున్నామని చెప్పారు. పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ తరుపున భీపాం అందించడం జరిగిందన్నారు.ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం ఖాయమని చెప్పారు. చివరి ఓటు బ్యాలేట్ బాక్స్ లో పడే వరకు అభ్యర్థులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ప్రతిపక్ష నాయకులు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని అలాంటి బూటకపు బెదిరింపులకు తల వంచవద్దని చెప్పారు. రాష్ట్రంలో రెండేళ్ళ ప్రజా పాలనలో కాంగ్రెస్ సర్కార్ ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడం జరిగింది అన్నారు.రెండేళ్ళ కాలంలో తాండూర్ మున్సిపల్ లో గతంలో చేయని అభివృద్ధి పనులు కాంగ్రెస్ సర్కార్ చేసి చూపిచ్చిందని చెప్పారు.మన ప్రభుత్వం చేసింది ప్రజలకు అర్థం అయ్యో విధంగా ఓటర్లకు వివరించే భాద్యత అభ్యర్థులు, పార్టీ నాయకులదేనని పేర్కొన్నారు.తాండూరు మున్సిపల్ లోని 36 స్థానాలలో 30 స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలవబోతున్నామని చెప్పారు. అతి కొంత కాలంలోనే కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ పీఠం కైవసం చేసుకుంటుందన్నారు.అభ్యర్థులు, పార్టీ ఇంచార్జీలతో సమన్వయంతో పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధార సింగ్, మున్సిపల్ ఎన్నికల పరిశీలకులు నరేందర్, రాంశెట్టి, కోర్డినేటర్స్ ఇఫ్తాకర్, అశోక్ కుమార్, పట్టణ అధ్యక్షుడు హాబీబ్ లాల, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, వార్డ్ ఇంచార్జీలు, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా కొడంగల్ పట్టణంలో ఫ్లాగ్ మార్చ్



**కొడంగల్ ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి న్యూస్ :** జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఆదేశాల మేరకు మున్సిపల్ ఎన్నికల నిర్వహణను దృష్టిలో ఉంచుకొని కొడంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ఫ్లాగ్ మార్చ్ ద్వారా ఎన్నికల సమయంలో శాంతిభద్రతలను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తిగా సిద్ధంగా ఉందని ప్రజలకు భరోసా కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా జరిగేలా అన్ని భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘించినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా పోలీస్ శాఖకు సహకరించాలని, ఏదైనా అనుమానాస్పద ఘటనలు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.అదేవిధంగా, ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని, శాంతియుత వాతావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి, కొడంగల్ ఎస్.ఐ సత్యనారాయణ, కొడంగల్ సర్కిల్ పోలీస్ సిబ్బంది, ఏఆర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మసుల మైభీ కుటుంబాన్ని పరామర్శించిన నాగారం గ్రామ సర్పంచ్ నిరటి లక్ష్మీ శ్రీనివాస్.

**ధారూర్ ఫిబ్రవరి 03(ప్రజా జ్యోతి)**

సోమవారం రాత్రి మసుల మైభీ అనారోగ్య కరణం వల్ల మృతి చెందడంతో నాగారం సర్పంచ్ నీరటి లక్ష్మి శ్రీనివాస్ విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి మసుల మైభీ గారి పార్థివ దేహానికి నివాళులు అర్పించీ వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాడ సంతాపాన్ని తెలిపి భగవంతుడు వారి కుటుంబన్నీకి మనోదర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు.కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వారి అంత్యక్రియలకు హనుమంత్ రెడ్డి.గ్రామ సర్పంచ్ నీరటి లక్ష్మి శ్రీనివాస్ ఐదు వేల 5000.రూపాయలు ఆర్థిక సాహయం అందించి భవిష్యత్తులో కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చిన నాగారం గ్రామ సర్పంచ్ నీరటి లక్ష్మి శ్రీనివాస్.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్.గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# పరిగి మునిసిపాలిటీలో తుది పోటీకి 60 మంది అభ్యర్థులు

**-18 వార్డుల్లో అన్ని స్థానాలకు పోటీ ఖరారు**
**- ఉపసంహరణల ప్రక్రియ ముగింపు**
**- 41 నామినేషన్లు ఉపసంహరణ**




**పరిగి, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి):** మునిసిపల్ కార్పొరేషన్లకు 2026లో జరుగనున్న రెండో సాధారణ ఎన్నికల నేపథ్యంలో పరిగి మునిసిపాలిటీలో వార్డు సభ్యుల నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ మంగళవారం ముగిసింది. వికారాబాద్ జిల్లాలోని పరిగి మునిసిపాలిటీలో మొత్తం 18 వార్డులు ఉండగా, ఎన్నికల కోసం 60 నామినేషన్లు దాఖలయ్యాయి.జనవరి 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు కొనసాగిన ఉపసంహరణల ప్రక్రియలో మొత్తం 41 చెల్లుబాటు అయ్యే నామినేషన్లు ఉపసంహరించబడ్డాయి. మంగళవారం ఒక్కరోజే వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకున్నారు.రాజకీయ పార్టీల వారీగా చూస్తే బీజేపీ నుంచి 10, సీపీఐ(ఎం) నుంచి 11, కాంగ్రెస్ నుంచి 12, బీఆర్ఎస్ నుంచి 13, టీడీపీ నుంచి 14, ఇతర గుర్తింపు పొందిన పార్టీల నుంచి 15, 16 సంఖ్యలో ఉపసంహరణలు నమోదయ్యాయి. ఏపీకి చెందిన వైఎస్సార్‌సీపీ, టీఎస్ఈసీతో పాటు ఇతర రాష్ట్రాల గుర్తింపు పొందిన పార్టీల నుంచి కూడా ఉపసంహరణలు జరిగినట్లు అధికారులు తెలిపారు. స్వతంత్ర అభ్యర్థుల నుంచి కూడా గణనీయ సంఖ్యలో నామినేషన్లు ఉపసంహరించబడ్డాయి.ఉపసంహరణల అనంతరం మిగిలిన అభ్యర్థులతో పోటీ తుది దశకు చేరుకున్నట్లు ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉందని, అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటీ, పరిగి మునిసిపాలిటీ కమిషనర్ తెలిపారు.

# పోటిలో 60 మంది అభ్యర్థులు

**- 18 వార్డుల్లో అన్ని స్థానాలకు పోటీ ఖరారు**



పరిగి మునిసిపాలిటీలో అభ్యర్థిత్వ ఉపసంహరణ అనంతరం తుది పోటీ అభ్యర్థుల జాబితా ఖరారైంది. మంగళవారం ఎన్నికల అధికారులు విడుదల చేసిన ప్రొఫార్మా- నివేదిక ప్రకారం మొత్తం 18 వార్డులకు 60 మంది అభ్యర్థు లు తుది పోటీలో ఉన్నారు.పరిగి మునిసిపాలిటీలో మొత్తం 18 వార్డులు ఉండగా , ప్రతి వార్డులో పోటీ కొనసాగనుంది. రాజకీయ పార్టీల వారీగా చూస్తే బీజేపీ నుంచి 15 మంది, సీపీఐ నుంచి 1, సీపీఐ(ఎం) నుంచి 2, కాంగ్రెస్ నుంచి 18, బీఆర్ఎస్ 18 అభ్యర్థులు పోటిలో వుండగా, టీడీపీ, ఏఐఎంఐఎం, వైఎస్సార్‌సీపీ, జనసేన, ఆప్, బీఎస్పీ, ఏఐఎఫ్‌బీ (ఫార్వర్డ్ బ్లాక్) తదితర పార్టీల నుంచి ఎలాంటి అభ్యర్థులు తుది పోటీలో లేనట్లు అధికారులు వెల్లడించా రు.అదేవిధంగా స్వతంత్ర అభ్యర్థులు 6 మంది తుది పోటీలో ఉండటం విశేషం. ఇతర రాష్ట్రాల్లో గుర్తింపు పొందిన పార్టీలు లేదా టీజీఎస్ఈసీతో నమోదు అయిన ఇతర రాజకీయ పార్టీల నుంచి కూడా ఎలాంటి అభ్యర్థులు పోటీలో లేరు.అభ్యర్థిత్వ ఉపసంహరణల ప్రక్రియ ముగియడంతో పరిగి మునిసిపాలిటీలో ఎన్నికల పోరు స్పష్టతకు వచ్చింది. ఇకపై ఎన్నికల ప్రచారం ఊపందుకో నున్నట్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాలని అధికారులు రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు సూచించారు.

# వికారాబాద్‌లో ప్రజాస్వామ్యంపై దాడి

**- స్పీకర్ కూతురు గెలుపు కోసం బీఆర్ఎస్ అభ్యర్థులపై ఒత్తిడి**
**- కాంగ్రెస్‌కు వత్తాసుగా మారిన పోలీసు వ్యవస్థ**
**డా. మెతుకు ఆనంద్**



**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ మున్సిపాలిటీలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ స్పీకర్ కూతురు గెలుపు కోసం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను మభ్యపెట్టి ఏకగ్రీవ ఎన్నికలకు ప్రయత్నిస్తున్నారని వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డా. మెతుకు ఆనంద్ తీవ్ర ఆరోపణలు చేశారు. మంగళవారం వికారాబాద్ మున్సిపల్ కార్యాలయంలో బీఆర్ఎస్ అభ్యర్థులను అభ్యర్థిత్వం ఉపసంహరించుకునేలా ఒత్తిడి చేయడానికి పోలీసు వ్యవస్థను ఉపయోగిస్తూ తమ పార్టీ కార్యకర్తలను నిర్బంధిస్తున్నారని ఆయన తెలిపారు. తమ పార్టీ అభ్యర్థుల వెంట ఒక్క బీఆర్ఎస్ కార్యకర్తను కూడా మున్సిపల్ కార్యాలయంలోకి వెళ్లనివ్వకుండా పోలీసులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల వెంట ఐదారు మంది నాయకులను పంపిస్తూ, వారికి పోలీసులు పూర్తి సహకారం అందిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులను దగ్గరుండి చేతులు పట్టుకుని తీసుకెళ్లడం, బీఆర్ఎస్ కార్యకర్తలను అడ్డుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. ఇలాంటి వ్యవహారాలు కొనసాగితే ప్రజలు తగిన సమాధానం ఇస్తారని హెచ్చరించారు. మరో రెండు సంవత్సరాల్లో రాష్ట్రంలో తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని, అప్పటివరకు అధికార దుర్వినియోగానికి పాల్పడిన అధికారులు బాధ్యత వహించక తప్పదని వికారాబాద్ డీఎస్పీని ఉద్దేశించి డా. ఆనంద్ హెచ్చరికలు జారీ చేశారు.




## మున్సిపల్ ఎన్నికలవేళ బిఆర్ఎస్ లో చేరికలు



**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 03(ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వికారాబాద్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీలో చేరికలు జోరుగా కొనసాగుతున్నాయి. రాజీవ్ గృహకల్ప (20వ వార్డు)కి చెందిన కృష్ణారెడ్డి (కిట్టు), ముజ్జు, పాషా, మిర్బాజ్ ఖాన్, అఫ్రోజ్, నదీమ్, రహీం, రఫి, సోహైల్, భాను, చరణ్, ఆఫ్జర్ ఖాన్, ముస్తఫా, జైలాబ్‌లతో పాటు మరో 50 మంది కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో వీరికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## 8వ వార్డు స్వతంత్ర అభ్యర్ధి లక్ష్మణ్ గెలుపు ఖాయం



**తాండూరు ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి :-** తాండూర్ పురపాలక సంఘం పరిధిలోని రాజీవ్ గృహకల్ప, ఇందిరమ్మ కాలనీ ప్రాంతం ఎనిమిదవ వార్డు నుంచి తెలంగాణ ఉద్యమకారుడు స్వతంత్ర అభ్యర్థిగా దౌరపల్లి లక్ష్మణ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వార్డులో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. తాను తెలంగాణ ఉద్యమకారుడిగా ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేకుండా మీ ముందుకు వచ్చానని చెప్పారు. నాకు మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఇదివరకు ప్రాతినిధ్యం వహించిన కౌన్సిలర్ రెండు వార్డులలో కూడా ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా వార్డును అభివృద్ధి చేస్తానని చెప్పారు. ఈనెల 11న జరిగే ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఆయన అభ్యర్థించారు.

## వికారాబాద్ మున్సిపాలిటీలో రెండు వార్డులు ఏకగ్రీవం

**- 32 వార్డుల్లో 112 మంది అభ్యర్థుల పోటీ**



**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 03( ప్రజా జ్యోతి):** వికారాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో కీలక దశ ముగిసింది. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో మున్సిపాలిటీ పరిధిలోని రెండు వార్డులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డి మంగళవారం వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయడానికి తొలుత 179 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, ఉపసంహరణ గడువు ముగిసే సరికి 67 మంది తమ నామినేషన్లను వెనక్కి తీసుకున్నారు. దీంతో రెండు వార్డుల్లో ఒక్కో అభ్యర్థి మాత్రమే మిగలడంతో అవి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లయ్యాయి. మిగిలిన 32 వార్డుల్లో మొత్తం 112 మంది అభ్యర్థులు తుది పోటీలో నిలిచినట్లు కమిషనర్ తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థులకు త్వరలో ఎన్నికల గుర్తులు కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే, ఎన్నికల నిబంధనలను ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు.